ANDHRA BHOOMI Phone: Editorial—74003
SECUNDERABAD ANDHRA PRADESH Office—Three Lines 72126

Reg H 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * *

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

సంపుటి 7 : సంచిక 333 * సికిందరాబాద్ 18-9-1967 సోమవారం * 4 పేజీలు : 10 పైసలు

కోళ్ళనుద్రాక్షతోటలను పెంచేవారికి
శుభవార్త
ద్రాక్షతోటల కొరకు మంచి నాణ్యమైన ఫిమ్మస్యూర్ మావర్ అరిచును. నమ్మకమైన మంచి ఫిమ్మస్యూర్ పెద్ద స్టాకులో అరిచును. పౌల్ట్రీ ఫారం కోళ్ళకొరకు మంచి నాణ్యమైన ఫిమ్మిల్ ఆయిస్టర్ షెల్ మిల్ షెల్ గ్రిట్ సరసమైన ధరలకు అరిచును.
గ్రామ్స్: ఆలపుష్పం Office: 45135 Resid.: 52285
ఎస్. శంకరప్ప అండ్ బ్రదర్స్
ఎండు చేపల వ్యాపారం,
బేగంబజార్, హైద్రాబాదు-12 ఆ. ప్ర. (R-5309)

లేడీస్ ఫేర్‌లో బనారసి
షో రూం
కడాపా చీరల్లో అనేక రకాలు
మ్యాచింగ్ బూట్స్ పర్సెస్, అందమైన పైజామా క్లాత్ సరికొత్త ధరలకు అరిచ్చాయి.
లేడీస్ ఫేర్
అవిదిరోడ్. ఫోన్: 51765
(BAP)

ఇతరరాష్ట్రాలకుచెందినవారిప్రాణాలు, ఆస్తులరక్షణకుగట్టిచర్యలు

వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రధాని ఇందిర సూచన

సింహళ పర్యటనకు నేడే ఇందిర పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (పి.టి.ఐ)

సింహళంలో నాలుగురోజుల పర్యటనకై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రేపు ఉదయం ఇక్కడ నుండి బైలుదేరుతారు.

శ్రీమతి ఇందిరాగాంధీ సుహృద్భావ పర్యటనకు వెడుతున్నప్పటికీ భారత, సింహళ ప్రధానులు అంతర్జాతీయ పరిస్థితిపై ముఖ్యంగా కమ్యూనిస్టు చైనా నుండి దాడి ప్రమాదం, వియత్నామ్, మధ్యప్రాచ్యం పరిస్థితులపై చర్చలు జరపడం సంభవం.

సింహళం పట్ల భారత దేశ మహృద్భావం గురించి శ్రీమతి ఇందిరాగాంధీ సింహళ ప్రధాని శ్రీ డడ్లీ సేనానాయకేతో పాటు ఇస్తారు. సింహళ అర్థికాభివృద్ధి కృషికి సహాయం చేయడానికి భారత దేశ సంసిద్ధతను కూడా ఆమె ప్రకటిస్తారు.

వివిధ సరుకుల కొనుగోలు కోసం సింహళానికి భారతదేశం ఇటీవల ఇచ్చిన రూపాయల రుణం మంజూరు చేసినది. ఇరు దేశాలు ఎగుమతి చేసే సరుకుల - ఉదాహరణకు తేయాకు - విషయం ఒక పరస్పర విధానం అమలు జరిపడం గురించి పరిశీలన జరగవచ్చు.

దౌర్జన్యంద్వారా పరప్రాంతాల ప్రజలను తరిమివేసే యత్నాలపై నిశిత విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (యు ఎన్.ఐ.)

తమ తమ రాష్ట్రాలలోని ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రజల ధనప్రాణాల రక్షణకు గట్టిచర్యలు గైకొనాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు అన్నిరాష్ట్రాలకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ కుటుంబ నియంత్రణపై చర్చాగోష్ఠిలో పాల్గొంటున్న అన్ని రాష్ట్రాల దేశభాషా పత్రికల సంపాదకుల సమక్షంలో ప్రసంగిస్తూ ఇతర రాష్ట్రాల ప్రజలను బయటికి గెంటడానికి హింసాకాండకు దిగడాన్ని ఆమె ఖండించారు. ఇది చాలా తీవ్రమైన ప్రమాదం. దీనిని అరికట్టడానికి తక్షణ చర్యలు అవసరం అని ఆమె చెప్పారు.

మన దేశంలో మొత్తంమీద పరస్పర్యతా భావం కన్పిస్తున్నదని, ఆర్థికంగా వెనుకబడియున్న కారణంగా అప్పుడప్పుడు కొన్ని వేర్పాటు ధోరణులు వ్యక్తమవుతున్నప్పటికీ, దేశం క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొన్నవలసివచ్చిన సమయంలో అంతా ఒక్కటిగానే మెలగుతున్నారని ఆమె చెప్పారు.

ప్రభుత్వం భాషాసమస్య పైగాని, మరేసమస్యపైగాని అనిశ్చిత వైఖరి నవలంబిస్తున్న దనడాన్ని ఆమె అంగీకరించలేదు.

ప్రభుత్వభాషా విధానం స్పష్టంగా ఉన్నది. దానిని ఎలా అమలు జరపడమనేదొక్కటే సమస్య. ఈ విషయంలో ప్రభుత్వం శాస్త్రీయ దృక్పథాన్ని అవలంభిస్తున్నదనీ ఆమె అన్నారు.

ఒకానొక భాషను అభ్యసించాలని ప్రజలను బలవంత పెట్టలేము. ఇటువంటి విషయాలలో నిర్బంధ విధానాలు ప్రపంచంలోని పలుచోట్లలోనూ సఫలం కాలేదు అని ఆమె చెప్పారు.

కేంద్ర, రాష్ట్రాలమధ్య సంబంధాలకు సంబంధించిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, కేంద్రం బలహీనంగా ఉన్నదన్న మాటను ఆమె తీవ్రంగా ఖండించారు. మనం పరిస్థితియాన్ని దూరదృష్టితో పరిశీలించడం అవసరం అని ఆమె అన్నారు.

"రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామిక పద్ధతులపై ఎన్నికైనవారు. ప్రజల కోర్కెను అంగీకరించం అని చెప్పేలా? బలాబలాల ప్రదర్శనవల్ల సమస్యలు పరిష్కారమవుతాయని సమస్యలను పరిష్కారమవుతాయి. ఏకాష్ట్రమైనా జాతికి శాశ్వత ప్రమాదం తెచ్చిపెట్టే పరిణామమైతే. దానిని తీవ్రంగా ఎదుర్కొనడ అవసరం" అని శ్రీమతి ఇందిర చెప్పారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు మొత్తంమీద కేంద్రంతో సహకరిస్తూనే ఉన్నాయి, దీనికి బదులుగా కేంద్రం వాటిని సంపూర్ణంగా సహకరిస్తూంది అని ఆమె చెప్పారు.

కేంద్రం సమపట్ల న్యాయంగా వ్యవహరించడంలేదని కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా ఫిర్యాదు చేస్తున్నాయి. రాష్ట్రాల కోరికలు కూడా చాలావరకు న్యాయమైనవే. అని కోరిన సహాయమంతా అందజేస్తే అటు రాష్ట్రాలకూ ఇటు కేంద్రానికీ ఎంతో మేలు జరుగుతుంది. అయితే దురదృష్టవశాత్తూ, కేంద్రానికి చాలినన్ని వనరులు లేవు. ఆ అవకాశం లభించినప్పుడు కేంద్రం రాష్ట్రాల కోరికలను తీర్చుగల పరిస్థితి ఏర్పడుతుంది అని ఆమె వివరించారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాల కోరికపట్ల కేంద్రం చిరాకుపడడం లేదని ఆమె

(మిగతా పేజీలో)

జైపూర్‌లో ఇంగ్లీషు చిత్రాల ప్రదర్శన నిలిపివేత

జైపూర్, సెప్టెంబర్ 17 (పి.టి.ఐ)

జైపూర్ లోని సినిమాథియేటర్లు నేడు ఇంగ్లీషు చిత్రాలను ప్రదర్శించలేదు. జైపూర్ లోని విద్యార్థులు ఇంగ్లీషును వ్యతిరేకంగా సాగిస్తున్న ఉద్యమం దృష్ట్యా ఇంగ్లీషు చిత్రాలను ప్రదర్శించరాదని థియేటర్ల నిర్వాహకులు ఈ నిర్ణయ గైకొన్నారు.

అమెరికాలో క్షిపణి విధ్వంసక ఏర్పాట్లు

వాషింగ్టన్, సెప్టెంబర్ 17 (పి.టి.ఐ.)

చైనా అణ్వాయుధ శక్తి పెరుగుతున్న దృష్ట్యా అమెరికాలో క్షిపణి విధ్వంసక ఏర్పాట్లు పూర్తి చేయాలని ప్రెసిడెంట్ జాన్సన్ ఉత్తర్వులు జారీ చేసారు.

1970 సంవత్సరం నాటికి ఖండాంతర పథ క్షిపణులు ప్రయోగించే శక్తిని చైనా సమకూర్చుకుంటుందని భావిస్తున్నారు.

బెంగాల్‌లో సాగుకాని భూములస్వాధీనానికి ఆర్డినెన్సు

కలకత్తా, సెప్టెంబర్ 17 (పి.టి.ఐ)

వ్యవసాయ ప్రయోజనాలకుపయోగించని భూములను స్వాధీనం చేసుకొని అర్థికాహారోత్పత్తికి వినియోగించే నిమిత్తం అభూములను భూపరిమితిని నైపుణ్యత శాస్త్రాలకంగా మంజూరు చేయడానికి ప్రభుత్వానికి అధికారం ఇస్తూ పశ్చిమబెంగాల్ గవర్నర్ ఒక ఆర్డినెన్స్ జారీ చేసారు.

ఈ ఆర్డినెన్స్ కాలపరిమితిని ఒక్కొక్క సంవత్సరం చొప్పున మూడు సంవత్సరాలకన్నా పొడిగించడం జరగదని వెల్లడించారు.

స్మశానవాటికలు ప్రార్థనా స్థలాలకు ఈ ఆర్డినెన్స్ వర్తించదు.

ఈ విధంగా స్వాధీనం చేసుకున్న స్థలాన్ని నిర్వహించిన రైతులు 6వ భాగం పంటను తామే ఉంచుకోవచ్చునని మిగిలిన 5/6 భాగం పంటను లేక దాని విలువను ప్రభుత్వానికి ఇవ్వాలని పేర్కొన్నారు.

సరిహద్దులలో ప్రశాంతత దృష్ట్యా గాంగ్‌టక్‌లో బ్లాకౌట్ సడలింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17 (యు. ఎన్. ఐ. పి. టి. ఐ)

ఈనెల 11వ తేదీనుండి కొన్నిరోజుల పాటు శాంతి నెలకొనడం అనంతరం నాథులా పాస్ లో తిరిగి యథాస్థితి ప్రశాంత నెలకొన్నది.

ఆకాశాలలో నాథులా కనుమవద్ద మృతి చెందిన, క్షతగాత్రులైన సైనికుల దేహాలను వెంటనే ఈవలకు తరలించి వీలులేక పోయింది. కాలువలు కొనసాగుతూనే ఉండడంవల్ల ఒక పక్కన అగుళ్ళ పర్వానికి మరోవైపున ఎముకలు కొరికే చలికి ఆ సైనికులు గురియైనారు.

నిన్న కురిసిన ఒప్పందం పరికారం మిగతా వారి దేహాలు ఈవలకు తెల్పారు. పరిస్థితి కు ఈవల కంచెవద్ద పడిపోయిన సైనికుల దేహాలను కూడా తీసుకువచ్చారు. కొంత మంది సైనికుల దేహాలు చైనీయులు తమవైపునకు తీసుకువెళ్ళే ఉంటారు.

అవి ఆవలివైపు ఉండడానికి అదే కారణమై ఉంటుంది.

మన వైపు ప్రాంతంలోపే పడి ఉన్న ఒక సైనికుడు కంకా బ్రతికిఉన్నారు. అది నిజంగా ఒక అద్భుతము మరో లోటైన సైనికుడు ప్రథమ చికిత్స చేయగా అతడుగాత్రుడు కోలుకున్నాడు.

సరిహద్దులో మన సైనికులు నెల కొల్పినకంచె మధ్యలో తెగి ఉన్నట్టు తెలుస్తున్నది.

బ్లాకౌట్ సడలింపు

గాంగ్‌టక్: నాథులా ప్రాంతంలో నెలకొన్న ప్రశాంత ఇంకా కొనసాగుతున్న కారణంగా బ్లాక్ అవుట్ ఉత్తర్వులను గత రాత్రిమండి సడలించారు.

శాంతి ఉత్తర్వు ప్రకారం ప్రజలు తమ ఇళ్ళలో దీపాలు ఉంచుకోవచ్చు. అయితే విమానదాడులు జరగకున్నట్టు హెచ్చరికలు రాగానే వెంటనేఆర్పివేయాలి.

ప్రహార యత్రాలద్వారా నాథులా ప్రాంతంలో చైనీయులు జరుపుతున్న విష ప్రచారాన్ని ఖండిస్తూ మన సైనికులు కూడా ప్రచారం ప్రారంభించారు.

చైనా ఆరోపణ

టోక్యో, సిక్కిమ్ ప్రజలను "మరింత తీవ్రంగా దాస్యశృంఖలాలలో" బిగించే నిమిత్తం సిక్కిమ్‌పై ఇండియా తన ఆధిపత్యాన్ని కట్టిపెట్టం చేసుకున్నదని చైనా ఆరోపించినట్టు ఎ. పి. విలేకరి వ్రాస్తున్నారు.

గతవారం సంపూర్ణ అరంభం కావడానికి పూర్వం రక్షణ ప్రాంతమైన సిక్కిమ్‌కు భారత ప్రభుత్వం అధిక సంఖ్యలో సేనలను తరలించినదని నవదైనా వార్తా సంస్థ ఆరోపించింది.

"లక్షా 60 వేల జనాభా కల సిక్కిమ్‌కు ఆ సైనికులు పెద్ద భారంగా తయారైనవారని పీకింగ్ రేడియో పేర్కొన్నది.

చైనాపై ఆరోపణలు దురాక్రమణలో సిక్కిమ్ ప్రజలు సమిధలుగా మారేవరకు సిక్కిమ్ ప్రజలు సమిధలుగా మారేవరకు ఇండియా వదలం అని ఆరేడియో ఆరోపించింది.

వైమానిక బలాన్ని ప్రయోగిస్తానని చైనా బెదరి చిరట్టు భారతఅధికారులు పనతులను వ్యాపింప చేస్తున్నారని కూడా ఆరేడియో ఆరోపించింది.

"నాథులావద్ద కంచె పదిలమేనా?"

ప్రభుత్వానికి లోహియా ప్రశ్న

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

నాథులావద్ద మన సైనికులు నెల కొల్పిన ముళ్ళకంచె కొంచెమైనప్పటికీ తెరిచి ఉన్నదీలేనిదీ ప్రజలకు స్పష్టంగా తెలుపవలసిందిగా సంయుక్త సోషలిస్టు పార్టీ వాయకుడు డాక్టర్ లోహియా నేడు ప్రభుత్వాన్ని కోరారు.

చైనా దాడిని తప్పిస్తామని బెదరించగా కాల్పులు నిలిపివేయవలసిన్న సమయంలో తొలుత భారతీయులు ఎందుకు కాల్పులు జరిపారో కూడా ప్రజలకు తెలుపాలని ఆయన కోరారు.

ఈ ప్రకటనను ఖండించవలసిందని కోరగా "ఈ ప్రభుత్వం మనకు నిస్సగేటు దేశ ప్రజలలో ప్రతి ఒక్కరూ అదే విధంగా భావిస్తున్నారని నేను నమ్ముతున్నాను" అని ఆయన అన్నారు.

ఎ.సి. ఆరోగ్యస్థితి తిరిగి క్షీణించిన సూచన

మద్రాసు సెప్టెంబర్ 17 (యు. ఎన్. ఐ. పి. టి. ఐ)

ఆంధ్రప్రదేశ్ హోమ్‌శాఖ మంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి ఆరోగ్య పరిస్థితిలో నిన్న కనిపించిన అభివృద్ధి నేడు లేదని ఆయన చికిత్స పొందుతున్న వైద్యులు అనుపత్రి అధికారులు నేడు చెప్పారు.

కేంద్ర నీటి పారుదలశాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు వాణిజ్యశాఖ మంత్రి శ్రీ దినేశ్ సింగ్ నేడు అనుపత్రికి వెళ్ళి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిని చూశారు

లోక్‌సభ స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నందిరెడ్డి, కేంద్ర పెట్రోలియం రసాయనాలశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, హైదరాబాదునుండి తెలిఫోన్ ద్వారా శ్రీ సుబ్బారెడ్డి ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకొంటున్నారు.

"శివసేన" తరహాలో "నాగసేన" స్థాపనకు యత్నాలు

వాగపూర్, సెప్టెంబర్ 17 యు ఎన్.ఐ

"శివసేన" దోరణులు త్వరలో వాగపూర్, విదర్భ ప్రాంతానికి కూడా వ్యాపించే సూచనలు కనిపిస్తున్నాయి. "శివసేన" తరహాలో "నాగసేన" స్థాపనకు సన్నాహాలు జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

ఈ విషయంలో పలువురు ప్రముఖులు కలవారు నేడిక్కడ సమావేశమై శివసేన కార్యక్రమం గురించి చర్చించారు.

జిల్లా పరిషత్తులు, స్థానిక సంస్థలలో సహా వివిధ కార్యాలయాలలో ఉద్యోగాలలో పేర్పాటు లాంటివారెక్కడ ఉన్నారనే విషయమై గణాంక సమాచారం సేకరించే నిమిత్త 100 మంది స్వచ్ఛంద కార్యకర్తలను నియమించాలని నేటి సమావేశం నిర్ణయించింది.

స్థానిక ప్రజలకు ఉద్యోగాల విషయములో జరుగుతున్న అన్యాయాలను గుర్తించడమే "నాగసేన" ఆశయమని సమావేశాన్ని ఏర్పాటుచేసిన అధ్యక్షుడు పూంజీ ప్రకటించారు.

కాంటన్ నగరంపై మావో వ్యతిరేక సేనల శతఘ్ని కాల్పులు

హాంగ్ కాంగ్, సెప్టెంబర్ 17 (రాయిటర్)

కాంటన్ నగరంలో దక్షిణప్రాంతంలో పేటలపై మావో వ్యతిరేక పక్షవారు మరణించగులు, శతఘ్నులతో కాల్పులు జరిపారని కాంటన్ నుండివచ్చి యాత్రికులు చెప్పినట్టు "హాంగ్ కాంగ్ స్టాండర్డ్" అను దినపత్రిక ప్రకటించినది.

హాంకాంగ్ సౌకర్యవంతంలో సత్యత్రి పక్షాలమధ్య ఘర్షణ జరుగుతున్నదని మావో వ్యతిరేక పక్షవారు కొన్నియుద్ధ నౌకలను స్వాధీనం చేసుకున్నారనీ మావో అనుకూల శక్తులు అధికారిక క్రియలో ఈనగరానికి తరలివస్తూ ఉన్నారని రేడియో మావో భావిస్తున్న యుద్ధం ప్రారంభం కావచ్చని ఈ యాత్రికులు సూచించారు.

జాతీయ సమైక్యతా పరిరక్షణలో ప్రతిపక్షాలు పాత్ర

లోక్‌సభ స్పీకర్ సంజీవరెడ్డి ప్రశంస

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెంబర్ 17

దేశ సమైక్యతకు ప్రమాదం ఏర్పడిన ప్రతి సందర్భంలోనూ దేశంలోని రాజకీయపార్టీలన్నీ సైద్ధాంతిక విభేదాలతో నిమిత్తం లేకుండా ఏకమై జాతిని ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చేస్తూ ఉండడం ముదావహమని లోక్‌సభ స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు అన్నారు.

నేడు ఇక్కడ పబ్లిక్ గార్డన్‌లో జరిగిన హోంసహాయానికి సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

దేశంలో ప్రజాస్వామ్యం వ్యవస్థ స్థిరపడకపోతే బలమైన ప్రతిపక్షం ఎంతో అవసరమని ఆయన అన్నారు

హైదరాబాద్ నగరం అన్ని జాతులు భాషలవారు కలిసిమెలిసి ఎట్టిఘర్షణలు లేకుండా జీవిస్తున్నారనీ కొన్ని ఇతర నగరాలలో ఉన్న సమస్యలు ఇక్కడ లేవని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

అంతకు పూర్వం నగర మేయర్ శ్రీ కొండారెడ్డి సన్మాన పత్రం సమర్పిస్తూ శ్రీ సంజీవరెడ్డి స్వయం ప్రతిభ ద్వారా ఉన్నత స్థితికి చేరుకున్నారని ఎంతక్లిష్ట సమస్యనయినా సులభంగా పరిష్కరించే చాతుర్యం ఆయనకు గలదనీ, ఆయన గొప్ప పరిపాలనాదక్షుడనీ, అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర మంత్రులు పార్లమెంటు సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ప్రభృతులస్వాగతం

లోక్‌సభ స్పీకరు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ఇక్కడకు వచ్చారు. ఆయన హైదరాబాద్‌లో రెండు రోజులు ఉంటారు.

శ్రీ సంజీవరెడ్డికి నేడంపేట విమానాశ్రయంలో అధికార అనధికార ప్రముఖులు పెద్దఎత్తున ఘనస్వాగతం చెప్పారు.

విమానాశ్రయం వద్దకు వచ్చిన వారిలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నందిరెడ్డి, అసెంబ్లీ స్పీకరు శ్రీ పి. వి. సుబ్బారెడ్డి, శాసనమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, రాష్ట్ర ప్రభుత్వంలోని కేబినెట్ మంత్రులు, నగర మేయర్ శ్రీ కొండారెడ్డి ప్రభృతులు, అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాళాని వెంకటరత్నం, రాష్ట్ర శాసన సభ సచివాలయం కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరి ఉన్నారు.

శ్రీ సంజీవరెడ్డి పలువురు పూలదండలు వేసారు.

ఆ తర్వాత ముఖ్య మంత్రితో కలసి శ్రీ సంజీవరెడ్డి విమానాశ్రయం నుండి "రాజ్ భవన్" కు వెళ్ళి ముఖ్యమంత్రి అతిథి అయ్యారు.

ఆ తర్వాత రాష్ట్ర శ్రీ సంజీవరెడ్డి నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. సోమవారం సమావేశం ఏర్పాటు 11.15 గంటలకు ఢిల్లీలో జరుగుతుందని తెలిపారు. తన పర్యటనా కార్యక్రమం ప్రకారం ఆదివారంనాడు ఆస్ట్రేలియా నందర్శించే పార్లమెంటరీ ప్రతినిధిబృందం తిరిగి వచ్చిన తర్వాత ఢిల్లీలో జరుగనున్న కామన్వెల్త్ స్పీకర్ల సమావేశానికి తాను హాజరౌతానని ఆయన చెప్పారు.

సైగాన్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి శాంతియుత పోరాటం

దక్షిణ వియత్నామ్ బౌద్ధులనిర్ణయం

సైగాన్, సెప్టెంబర్ 17 (యు. పి. ఐ)

దక్షిణ వియత్నామ్ అధ్యక్షునిగా ఎన్నికైన ఎన్ గుయెన్ వాన్ థిఉ ప్రభుత్వాన్ని కూలదోయడానికి అహింసా పద్ధతిలో సర్వవిధ పోరాటాలు సడుపనున్నామని దక్షిణ వియత్నామ్ బౌద్ధమత సంస్థ ప్రతినిధి ప్రకటించారు.

మారు పేరుతో తవరకు అసలు ఎన్నికలు జరగలేదని ఆయన చెప్పారు.

కెనడా సహకారానికి మొరార్జీ ప్రశంస

మాంట్రియల్, సెప్టెంబర్ 17 (పి.టి.ఐ)

భారతదేశ అభివృద్ధికి కెనడా చేస్తున్న సహాయాన్ని ప్రశంసిస్తూ ఉభయదేశాల మధ్య అత్యంత స్నేహపూర్వకమైన సంబంధాలున్నాయని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ ఇక్కడ ప్రకటించారు.

కెనడాలో మూడురోజుల పర్యటన నేడు నిన్న న్యూయార్క్ నుండి ఇక్కడికివచ్చిన శ్రీ మొరార్జీదేశాయ్ పత్రికా విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ పై విధంగా అన్నారు.

పత్రికా సూచనలలో భారత సంబంధాలను చైనాతో సరిహద్దుసమస్యలు వల్లనూ బెంగాల్‌లో అతివాద కమ్యూనిస్టుల ప్రాబల్యం కేంద్ర ఉప మంత్రివర్గం, భారత, పాక్ సంబంధాలు భారత ఎన్నికలపై ప్రభావం వ్యాప్తులు మొదలైన అంశాలను ఆయన ప్రస్తావించారు.

పత్రికా సూచనలలో భారత సహకారం కెనడా ఇండియా సంబంధాలను పటిష్టపరిచినదని పేర్కొన్నారు. అలాగే జరిగిన చర్చలలో పరస్పర ఆసక్తి విషయం చర్చించుకోవలసి ఉంటుందని. భారతలో చైనా దుష్ప్రచారాలు ప్రసక్తి ఉదహరించి ఆయన అన్నారు.

భారతదేశ భద్రతకు చైనా పెద్ద ముప్పుగా పొంచుకుని ఉన్నదనీ చైనా ఇండియా మధ్య యుద్ధం వస్తే ప్రపంచ దేశాలు ఆ విషయంలో ప్రశ్న లేదనీ అయితే భారత దేశం అక్రమస్థలాలు ఉంటూ ఉపయోగించి భద్రత నేయవలసి వస్తున్నదనీ ఆయన అన్నారు చైనా వాస్తవ పనకు తీరాకేత్సు ముప్పు

చందాదారులకు విజ్ఞప్తి

లోగడ ప్రకటించిన పారిశ్రామిక పత్రికా సమ్మెకు సంబంధించి "ఆంధ్రభూమి" తి. 2-9-67 నుండి తి. 9-9-67వ తేదీవరకు ప్రకటించినట్లు పడలేదు. అయితే తి. 10-9-67వ తేదీ నుండి "ఆంధ్రభూమి" యథా ప్రకారంగా వెలువడుచున్నది.

పత్రిక వెలువడని ఎనిమిది రోజులకు గాను తమ చందా గడువును తగినంతగా పొడిగిస్తూ, సర్దుబాటు చేయడమైనదని అంశం మూలముగా తెలుపుచున్నాము.

కార్యాలయంగా ప్రకటించిన ఈ అసౌకర్యాన్ని మన్నించి, మాకు సహకరించవలసిందిగా చందా దారులను సూచిస్తూ శెలవు తీసుకొనుచున్నాము.

జనరల్ మేనేజర్
"ఆంధ్రభూమి"

ఉత్పత్తి, పంపిణీల జాతీయకరణ ద్వారా దారిద్ర్య నిర్మూలన

యన్. జి. రంగా సంఘం వార్షిక మహాసభలో వి. కె. కృష్ణమేనన్ అభిభాషణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 17

దేశంలో చారిత్రాత్మకమైన నియంత్రణలు లేకుండా ఉత్పత్తి పంపిణీల జాతీయం చేయాలనే లక్ష్యాధికారి సాధించడానికి ఇది అత్యవసరమైన చర్యలని శ్రీ వి. కె. కృష్ణమేనన్ నేడు ఇక్కడ అన్నారు.

నేడు ఇక్కడ గాంధీభవనంలో కాస్త్ర యన్. జి. రంగా సంఘం వార్షిక మహాసభలలో ప్రసంగిస్తూ శ్రీ మేనన్ పై విధంగా అన్నారు.

దేశంలో అవసరాలకంటే రోజురోజుకు తీవ్రమైపోతున్నదనీ, దేశప్రజలకు ఒక కుదుపుగా భావించి సమాధానగా పరిణతి ఉరవనిదే ఈ సమస్య పరిష్కారం కాదని ఆయన అన్నారు.

ప్రభుత్వం మనవిధానాన్ని ఖండించడానికి సఫలంకు చేస్తున్నారు ప్రయత్నాలు ఎన్నికలు వస్తాయని ఆయన అన్నారు. "దేశంలో గల ప్రజలు కనుపుడు సంక్షేమం ఆశలు బాధతో అలసిపోతూ ఉండగా మరోక ప్రాంతంలో ప్రజలు మృష్టాన్నం భుజించి మిగులుకుంటూ ఉండగా మనమంతా ఒక జాతివని ఎలా చెప్పుకోవడం" అని ఆయన ప్రశ్నించారు.

నిధి తీరువా తగ్గించడం, కూలీ ఎత్తివేత ఆర్థిక సంస్థలను జాతీయం చేయడం సక్రమంగా నిర్వహించి పేదలకు ఎలుకల బాధను నిర్మూలించడం ద్వారా

(మిగతా పేజీలో)

* మీరుకోరుకున్న

అందాల రాణిగా
ఫుడ్యాలంటే
గద్వాల, పెంకటగిరి, ధర్మవరం,
కంచి, అస్సామ్ చేనేత, రాజస్థాని
కాటన్, కాంచీపురం సిల్క్

చీరలు
జరీచీర వస్త్రాలు ధరించండి
అరుదైన నమూనాలు, రంగులు, షేడ్‌లు మరియూ పట్టుచీరలు, మీకు నచ్చినవాటిని కొనుక్కోండి

క్వీన్స్ సిల్క్ స్టోర్స్
సిల్క్ చీర వస్త్రాలకు పెట్టింది పేరు
117, మహాత్మాగాంధీ రోడ్, సికిందరాబాద్
ఫోన్: 75606

1967-68 లో మీ అదృష్టము

పరైన ఒక పుష్పం పేరున్ను, మీ చిరు నామాయున్ను వ్రాసిన ఒక పోస్టుకార్డు మాత్రం పంపండి. మీకు వచ్చే 12 నెల లోవ్యాపారంలో లాభ నష్టములు ఉద్యోగంలో ప్రమోషను, బదిలీ సంతానం వివాహం సౌఖ్యం మొదలైన వివరములు. దుష్ట గ్రహపీడలకుశాంతి విధానములతో పాటు రు. 1-25 పైసలకు పంపగలము. పోస్టేజి అదనం. ఒక సారి చూచిన మీకే తెలియగలదు.

PT. DEV DUTT SHASTRI
Raj Jyotshi, (A.B.S.)
P.B. 86, JULLUNDUR CITY.

కావలెను

ట్రాక్టర్ల అమ్మకానికి దిగువ తెల్పిన ప్రదేశాల్లో, సేల్స్ అండ్ సర్వీసుడీలర్లు కావలెను. వర్కు షాప్ సౌకర్యాలుగలవారు మాత్రమే దరఖాస్తు చేయాలి.

(1) వరంగల్
(2) తెనాలి
(3) నిజామాబాద్
(4) ఖమ్మం
(5) ఒంగోలు
(6) మహబూబ్ నగర్
(7) కరీంనగర్
(8) బోధన్
(9) నల్గొండ
(10) అదిలాబాద్
(11) జగిత్యాల్
(12) నిర్మల్
(13) సిద్దిపేట
(14) భువనగిరి
(15) తాండూర్
(16) గద్వాల్
(17) సూర్యాపేట్
(18) మెదక్
(19) సిరిసిల్లా
(20) మంచిర్యాల్
(21) ఆర్మూర్
(22) మహబూబాబాద్
(23) జహీరాబాద్
(24) వనపర్తి
(25) జనగాం
(26) డోర్నకల్
(27) విజయవాడ
(28) దేవరకొండ
(29) జాన్వాడ
(30) గురజాల

దరఖాస్తు దారు పైన పేర్కొన్న అమ్మకంలో అనుభవం తెల్పుచూ పోస్టు బాక్స్ నెం. 1520, సికింద్రాబాద్ కు వ్రాయండి.

దరఖాస్తులు పంపుటకు చివరి తేది 30-9-67.

(A.A.)

కావలెను

రాజ్‌దూత్ మోటార్ సైకిల్స్ అండ్ జావా స్కూటర్ల అమ్మకానికి దిగువ తెల్పిన ప్రదేశాలలో సేల్స్ అండ్ సర్వీసు డీలర్లు కావలెను.

జోన్ వారీగా టూ ప్రాముఖ్యం ప్రకారం మీకు అనుగుణ్యమైన ప్రదేశములను చూపుచూ పోస్టు బాక్స్ నెం. 1520, సికింద్రాబాద్ కు 10 రోజుల్లోపు వ్రాయండి.

జోన్
(1) కంటోన్మెంట్ ఎ
(2) జార్ బాజా బి
(3) ముషీరాబాద్ సి
(4) గౌలిగూడ డి
(5) చార్మినార్ ఇ
(6) పరూర్ నగర్ ఎఫ్
(7) బాంబాయగుట్ట జి
(8) రాజేంద్రనగర్ హెచ్
(9) గోల్కొండ ఐ
(10) సైదాబాద్ జె
(11) నవనీతనగర్ కె
(12) గంగవరం (రామచంద్రాపురం) ఎల్

(A.A.)

కావలెను

రాజ్‌దూత్ మోటార్ సైకిల్స్ అండ్ స్కూటర్ల అమ్మకానికి దిగువ తెల్పిన ప్రదేశాల్లో సేల్స్ అండ్ సర్వీస్ డీలర్లు కావలెను.

(1) గుంటూరు
(2) వరంగల్
(3) నిజామాబాద్
(4) తెనాలి
(5) కొత్తగూడెం
(6) విజయపురి
(7) ఒంగోలు
(8) అదిలాబాద్
(9) కరీంనగర్
(10) నల్గొండ
(11) మహబూబ్‌నగర్
(12) మెదక్

దరఖాస్తుదారులు పైన పేర్కొన్న అమ్మకంలో అనుభవం తెల్పుచూ పోస్టు బాక్స్ నెం. 1520, సికింద్రాబాద్ కు వ్రాయండి.

దరఖాస్తులు పంపుటకు ఆఖరు తేది 30-9-1967.

(A.A.)

కావలెను

రాజ్‌దూత్ మోటార్ సైకిల్స్ అండ్ స్కూటర్ల అమ్మకానికి దిగువ తెల్పిన ప్రదేశాల్లో సేల్స్ అండ్ సర్వీసు డీలర్లు కావలెను. వర్కు షాప్ సౌకర్యాలుగలవారు మాత్రమే దరఖాస్తు చేయాలి.

(1) వరంగల్
(2) తెనాలి
(3) నిజామాబాద్
(4) ఖమ్మం
(5) ఒంగోలు
(6) మహబూబ్ నగర్
(7) కరీంనగర్
(8) బోధన్
(9) నల్గొండ
(10) అదిలాబాద్
(11) జగిత్యాల్
(12) నిర్మల్
(13) సిద్దిపేట
(14) భువనగిరి
(15) తాండూర్
(16) గద్వాల్
(17) సూర్యాపేట్
(18) మెదక్
(19) సిరిసిల్లా
(20) మంచిర్యాల్
(21) ఆర్మూర్
(22) మహబూబాబాద్
(23) జహీరాబాద్
(24) వనపర్తి
(25) జనగాం
(26) డోర్నకల్
(27) విజయవాడ్
(28) దేవరకొండ
(29) జాన్వాడ
(30) గురజాల

దరఖాస్తు దారు పైన పేర్కొన్న అమ్మకంలో అనుభవం తెల్పుచూ పోస్టు బాక్స్ నెం. 1520, సికింద్రాబాద్ కు వ్రాయండి.

దరఖాస్తులు పంపుటకు ఆఖరు తేది 30-9-1967.

(A.A.)

ఉక్కు ఫ్యాక్టరీలకు సరఫరా చేసే బొగ్గు ధరలపై ఒప్పందం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17. (పి టి ఐ)

ప్రభుత్వ ప్రతినిధులు, ప్రైవేటురంగంలోని నేల బొగ్గు పరిశ్రమ ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమై జరిపిన చర్చలలో బొగ్గుధర నిర్ణయంపై అంగీకారం కుదిరినట్టు తెలుస్తున్నది.

ఉక్కు ఫ్యాక్టరీలకు సరఫరాచేసిన బొగ్గుకు టన్నుకు ఐదు రూపాయలు ఎక్కువ ఇవ్వాలని నిర్ణయించారు.

ప్రైవేటురంగ లోని బొగ్గు గనుల యజమానులసంఘాల సంయుక్త కార్యవర్గం ప్రతినిధులు, ఉక్కుశాఖ కార్యదర్శి శ్రీ హెచ్. లాల్ ఈ చర్చలలో పాల్గొన్నారు.

ధరల నిర్ణయం బొగ్గు వాణ్యతల ఆధారపరిచే విధానం అనే రెండు సమస్యలపై నా ఒప్పందం కుదిరింది గనుల యజమానులు ఉక్కు ఫ్యాక్టరీలకు బొగ్గు సరఫరా చెయటానికి ప్రారంభిస్తారని అనుకొంటున్నారు.

బొగ్గు సరఫరా సెప్టెంబర్ 16 తేదీ నుండి నిలిచిపోయింది.

పర్కాల తాలూకా వతన్‌దార్ల సంఘ సమావేశం

వరంగల్, సెప్టెంబర్ 17

వరంగల్ జిల్లా. పర్కాల తాలూకాలో ఇటీవల జరిగిన వతన్‌దార్ల సమావేశంలో అడ్ హాక్ కమిటీ నియామకం జరిగింది. తెలంగాణా వతన్‌దార్ల సంఘ కేంద్ర కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ ఆర్. వెంకటరామారావు ఈ సమావేశానికి హాజరై సభ్యత్వం త్వరలో పూర్తిచేసి తాలూకా సంఘాన్ని పటిష్టం చేయాలని ఉద్బోధించారు. అడ్ హాక్ కమిటీకి దిగువవారు ఎన్నికైనారు.

శ్రీ పి. మనోహరరావు అధ్యక్షుడు శ్రీ పి. వెంకటనర్సయ్య ఉపాధ్యక్షుడు. శ్రీ పుల్లారెడ్డి కార్యదర్శి. శ్రీ బింగా వెంకటరావు సంయుక్త కార్యదర్శి. శ్రీ కె. కిషన్ రావు కోశాధికారి.

బాపయ్య మృతిపట్ల అసెంబ్లీ సంతాపం

హైదరాబాద్, సెప్టెంబర్ 17 ఎఎన్ఎస్

మాజీ శాసనసభ్యుడు శ్రీ గింజుపెల్లి బాపయ్య మృతిపట్ల రాష్ట్ర అసెంబ్లీ నేడు సంతాపం ప్రకటించింది.

వ్యవసాయశాఖమంత్రి శ్రీ తిమ్మారెడ్డి సభలో సంతాప తీర్మానం ప్రతిపాదిస్తూ. శ్రీ బాపయ్య ఉన్నత గుణగణాలను నిరాడంబర జీవితాన్ని గురించి ప్రస్తావించారు

శ్రీ బాపయ్య మృతికి సంతాపం వ్యక్తపరిచిన ప్రముఖ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న. శ్రీ యుతులు స్వర్గీ వేమయ్య టి. నాగిరెడ్డి టి.ఎస్. మూర్తి: బి.వి రమణయ్య. సి.వి. కె. రావు. రాజ రామనాథం. వావిలాల గోపాలకృష్ణయ్య. సి హెచ్ నాగయ్య మాలే వెంకటనారాయణ, వాకాటి పాల్ వెల్లి ప్రసంగించారు.

కాపలాదళంతో ఘర్షణలో మిజో విద్రోహి మరణం

ఇంఫాల్, సెప్టెంబర్ 17 (పిటిఐ)

మిజోకొండల సరిహద్దునానుకొని యున్న చూడా బాంద్‌పూర్ కు సైరుతి దిక్కుగా సుమారు 60 మైళ్ళ దూరంలో ఒక పోట సాయుధులైన మిజో విద్రోహుల ముఠాకు, కాపలా దళానికి జరిగిన మర్పణలో ఒక విద్రోహి మరణించినట్లు మరో నలుగురు పట్టుబడ్డట్టు నేడిక్కడి సమాచారం చేరింది. ఈ మర్పణ సెప్టెంబర్ 14వ తేదీ జరిగింది.

పట్టుబడిన వారిలో ఇద్దరు మిజో విద్రోహులు పైనికాధికారులమని చెప్పుకొంటున్నారు.

చూడాచాంద్‌పూర్ కు సుమారు 5 మైళ్ళ దూరంలోనున్న సురోకపోట ఈ దళాలు మరో మిజో విద్రోహి కూడా పట్టుకున్నాయి. ఇతనివద్ద కొన్ని ముఖ్యమైన పత్రాలు లభించాయి.

శ్రీ అప్పయ్యదీక్షితేంద్ర జయంత్యుత్సవం

సికింద్రాబాద్, సెప్టెంబరు 17

దిగువ దండసంఘాలు, సిద్ధాంత లేఖ సంగ్రహాది సత్రాదిక గ్రంథకర్త అమేయ ప్రతిభాసంపన్నులైన శ్రీ అప్పయ్య దీక్షితేంద్రులవారి జయంత్యుత్సవం సెప్టెంబర్ 19 మంగళవారం నాడు కీపు హైస్కూల్ లో విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ ఎస్ రమేశన్ అధ్యక్షతన జరుగనున్నది.

శ్రీ పరళ సుబ్రహ్మణ్యశాస్త్రి. శ్రీ కె. ఆర్. సుబ్రహ్మణ్యం. శ్రీ వి. రామస్వామి శాస్త్రి. శ్రీ దిగవాకర్ల వెంకటావధాని ప్రసంగిస్తారు.

కాంబోడియాలో జోక్యం పెట్టుకోవద్దని మావోకు సిహనౌక్ హెచ్చరిక

నామ్ పెన్, (కాంబోడియా) సెప్టెంబర్ 17 (యు ఎన్. ఐ)

మావో సేటుంగ్ పట్ల తనకు ఎంత అభిమానం ఉన్నప్పటికీ ఆయన కాంబోడియా వ్యవహారాలలో జోక్యంకల్పించుకోవడాన్ని తాను సహించలేనని రాజ్యాధినేత నరోదమ్ సిహనౌక్ నిన్న ఇక్కడ చెప్పారు.

చైనా మార్క్సు, లెనిన్ లమతిరస్కరించినట్లు కన్పిస్తున్నది మరో ఒక్కడే సత్యం చెబుతున్నట్టు: నిజమైన కమ్యూనిజానికి ఆయన బద్ధుడైనట్టు అది గొంతెత్తి అరుస్తున్నది అని ఆయన అన్నారు.

నరోదమ్ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, చైనా చెప్పుతున్న సిద్ధాంతాలకు దాని ఆచరణ పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నదని అన్నారు.

కాంబోడియా లోని చైనా అనుకూలరతో సిహనౌక్ కు జరుగుతున్న తగాదాలో ఆయనను సమర్థించడానికి ఈ బహిరంగసభ ఏర్పాటయినది. కాంబోడియా-చైనా మైత్రి సంఘాన్ని రద్దు చేయడమేకాక, తన మంత్రి వర్గంలోని ఇద్దరు చైనా అనుకూల మంత్రులకు ఆయనఉద్వాసన చెప్పాడు. పెకింగ్ లోని తన రాయబారిని, ఒక్కరు తప్ప మిగతా దౌత్య కార్యాలయ కార్యదర్శులందరినీ స్వదేశం రప్పించారు.

ప్రధాని సింహళ పర్యటనపై రేడియో ఫొటోలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

భారత ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ సింహళంలో జరుపనున్న పర్యటన సందర్భంలో తీసిన ఛాయాచిత్రాలను ఆలస్యంలేకుండా ఈదేశానికి పంపేందుకు వీలుగా, సింహళం నుంచి ఎఫ్ఎమ్ రేడియోఫోటో సౌకర్యాన్ని ఏర్పాటుచేస్తున్నారు. సెప్టెంబర్ 18 నుంచి 21వ తేదీవరకూ ఈ సదుపాయం ఉంటుంది. ప్రధాన మంత్రి పర్యటన సందర్భంలో, కొలంబో-ఢిల్లీల మధ్య ఎఫ్ఎమ్ రేడియో టెలిఫోన్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటుచేస్తున్నారు. ఇప్పట్లో ఈ సర్వీసు, మద్రాసుద్వారా పనిచేస్తున్నది.

పంచాంగం

సోమవారం-సెప్టెంబరు 18

స్వస్తి శ్రీ చాంద్రమాన క్లవంగ నామ సంవత్సర భాద్రపద పూర్ణిమ రాత్రి గం 10-29 నిల వరకు. తదుపరి కృష్ణపాడ్యమి. పూర్వాభాద్ర రాత్రి గం 1-44నిల వరకు తర్వాత ఉత్తరాభాద్ర వర్జ్యం ఉదయం గం 6-28నిల నుండి గం: 8-12 నిల వరకు.

ఉదయము ప్రయాణములకూ వ్యాపార సంబంధ విషయములకూ గృహారంభ సతియందు మూర్పులకూ క్రీడా గంగ సంబంధవిషయములకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ సారస్వత కళారంగ సంబంధ విషయములకూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపారరంగం:- పేడి బంగారములు, నూనెలు నూనెగింజలుస్టాకులు షేర్లు యథాతథముగా నుండును. ప్రస్తుత జనసమార ధర హెచ్చును.

ఎ.ఐ.సి.సి. తీర్మానం అమలుకై ఉద్యమం

పార్లమెంటరీ పార్టీ బృందం పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (పి.టి.ఐ)

ఎ. ఐ. సి. సి. గత జూన్ నెలలో జరిపిన దళ సూత ఆర్థిక కార్యక్రమ తీర్మానాన్ని వెంటనే అమలు జరపాలని కోరుతూ ప్రచార ఉద్యమం జరపడానికిగాను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి చెందిన 12 మంది సభ్యులువచ్చే అక్టోబర్ 2 నుండి దేశం అంతటా 15 రోజులు పర్యటిస్తారు.

పార్టీ సభ్యులు 116 మంది ఇటీవల ఒక మెమొరాండం ద్వారా ఆర్థిక కార్యక్రమ తీర్మానాన్ని తక్షణమే అమలు జరపవలసిందిగా ప్రధానికి విజ్ఞప్తి చేసారు.

జైపూర్, ఆగ్రా, తుండ్ల కాన్పూరు లక్నో, పాట్నా కలకత్తా, మద్రాసు, బెంగుళూరు, హైదరాబాద్, పూనా, బొంబాయి నగరాలను ఈ బృందం సందర్శించవచ్చు.

పర్యటన జరపనున్న బృందంలో శ్రీ వెంకటేశ్ కంటి వెంకటసుబ్బయ్య కూడా ఉన్నారు.

చంచల్‌గూడాలో పహిల్వాన్ హత్య: ఐదుగురి నిర్బంధం

హైదరాబాదు, సెప్టెంబర్ 17 (ఎ. ఎస్. ఎస్)

నూర్ మహమ్మద్ అనే పహిల్వాన్ ను ఈనెల 16వ తేదీ రాత్రి చంచల్‌గూడాలో హత్యచేశారు. ఆ సంఘటనను పురస్కరించుకుని ఐదుగురిని నిర్బంధించారు.

సలామ్ అనే వ్యక్తితోకలసి నూర్ మహమ్మద్ అర్రాత్రి చంచల్‌గూడ వెళ్తుండగా ఎవరో ఎనిమిదిమందిఅయనపై దాడి చేసి కత్తులతో పొడిచినట్టు తెలిసింది అనుపత్రికి తీసుకువెళుతుండగానే ఆయన మరణించారు.

నగర పోలీస్ క్రైమ్ బ్రాంచివారు దర్యాప్తు జరుపుతున్నారు.

బోనాలవద్ద రోడ్డుకు కెప్టెన్ రఘునందన్ నామకరణం

హైదరాబాదు సెప్టెంబర్ 17

కరీంనగర్ జిల్లా, సిరిసిల్లా తాలూకాలోని, రెండు గ్రామాలను కలుపుతూ, గ్రామస్తులు శ్రమదానంతో నిర్మించిన రోడ్డుకు గూర్గా కైఫీల్స్‌కు చెందిన కెప్టెన్ బోనాల విజయ రఘునందన్ రావు పేరు పెట్టారు. ఆయన 1965 సెప్టెంబర్ 17వ తేదీన, అఖ్నూర్ జాండ్ రంగంలో పాకిస్తాన్ సేనలతో జరిగిన పోరాటంలో మరణించారు. కరీంనగర్ జిల్లాలోన బోనాల ఆయన స్వగ్రామము.

బోనాల, మరి రెండు గ్రామాలను కలుపుతూ నిర్మించిన ఈ మార్గానికి నేటి సాయంత్రం 3 గంటలకు జిల్లా కలెక్టర్ శ్రీ మూలకొండయ్య ప్రారంభోత్సవం చేశారు. ఒక ఎకరం భూమిలో మూడు వేల రూపాయల ఖర్చుతో నిర్మింపబడిన ప్రాథమిక పాఠశాలను చల్లా పరకురాములు ఆయన సహోదరులు విరాళంగాఇచ్చారు కెప్టెన్ రావు పేర నామకరణం చేసిన ఈ పాఠశాలకు జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ డి. హనుమంతరావు ప్రారంభోత్సవం చేశారు. పంచాయితి సమితి సభ్యులతో ఈ పాఠశాలను నిర్మించారు.

కెప్టెన్ రావు పేరుతో నిర్మించిన బోనాల, సిరిసిల్లా గ్రామాలను కలిపే మార్గానికి, అక్టోబర్ 2వ తేదీన రాష్ట్ర కార్మిక సమాచార మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ప్రారంభోత్సవం చేస్తారు.

బంగ్లా కాంగ్రెస్‌లో కబీర్, ముఖర్జీ వర్గాల మధ్య విభేదాలు

కలకత్తా, సెప్టెంబర్ 17 (యు.ఎన్.ఐ)

ధాన్యసేకరణకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం జరుపుతున్న యత్నాలకు మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ అడుగడుగునా అడ్డుతగులుతున్నదనీ, రాష్ట్రంలో అరాచక స్థితిని సృష్టిస్తున్నదనీ బంగ్లాకాంగ్రెస్-భారతీయ క్రాంతిదళ్ నాయకుడుడైన శ్రీ హుమాయూన్ కబీర్ చేసిన ప్రకటనపట్ల పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన తీవ్రఅభ్యంతరం తెలిపింది.

ఐక్య సంఘటనలోని ఒక పార్టీపై మరో పార్టీ బహిరంగంగా విమర్శలకు పాల్పడరాదని నిర్దేశిస్తూ రెండువారాల క్రితమే రూపొందించిన నియమావళిని ఉల్లంఘిస్తూ శ్రీ కబీర్ చేసిన ప్రకటన పట్ల ఐక్యసంఘటన ఆందోళన వ్యక్తం చేసినదని సంఘటన ప్రతినిధి ఒకరు తెలిపారు.

కబీర్‌పై ధారా విమర్శ

భారతీయ క్రాంతిదళ్ తరఫున పశ్చిమబెంగాల్ లో తమ పార్టీకి చెందిన ఒక వర్గం ఏర్పాటుచేసిన అర్గసైజింగ్ కమిటీలో బంగ్లా కాంగ్రెస్ చేరే ప్రసక్తి లేదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుశీల్ కుమార్ ధారా ప్రకటించారు.

కేంద్రమాజీమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ నాయకత్వాన కీలవర్గం అర్గసైజింగ్ కమిటీని ఏర్పాటు చేసింది.

ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ వాయకత్వాన కలవర్గానికి, కబీర్ వర్గానికీమధ్య రాజీ సాధనావాళాలు సన్నగిలుతున్నట్టు శ్రీ ధారా ప్రకటనను బట్టి కనిపిస్తున్నది.

అయితే క్రాంతిదళ్‌కు పశ్చిమ బెంగాల్ లో ఒక శాఖను ఏర్పాటు చేస్తామని శ్రీ ధారా చెప్పారు.

క్రాంతిదళ్‌కుతానే అనుబంధశాఖగా ప్రకటన చేసుకునే హక్కు ఏ రాష్ట్ర పార్టీకిలేదని శ్రీ కబీర్ ఢిల్లీలోచేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తు శ్రీ ధారా పై విధంగా చెప్పారు.

నాసర్ రాజీనామాపై పదంతుల ఖండన

కైరో సెప్టెంబర్ 17 (ఎ.ఎఫ్.పి)

అధ్యక్షుడు నాసర్ రాజీనామా చేసినట్టు వ్యాపించిన పదంతులను ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం నేడు అధికార పూర్వకంగా ఖండించింది.

ఈ వార్తలు కేవలం కల్పితాలనీ పూర్తిగా నిరాధారమనీ అధికార ప్రకటన పేర్కొన్నది.

పీఠాట్ నుండి పారిస్‌కు నేడు అధ్యక్ష పదవికి నాసర్ రాజీనామా చేసారన్న వార్తలు అందినవి.

అధికోత్పత్తితోడు జనాభా పెరుగుదల నిరోధానికి కృషి

కుటుంబనియంత్రణ ఉత్సవాల సందర్భంలో గవర్నర్ సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 17

అధికాహారోత్పత్తి సాధనకు కృషి చేయడంతోపాటుజనాభా పెరుగుదలను అరికట్టడానికి కూడా యత్నాలు జరగాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్ళై చెప్పారు.

కుటుంబ నియంత్రణ ఉత్సవాల సందర్భంలో గతరాత్రి రేడియోలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

ఆయన తమ ప్రసంగంలో ఇలా పేర్కొన్నారు.

సెప్టెంబరు 16 నుండి 30వ తేదీవరకు మనం కుటుంబ నియంత్రణ మహోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ సందర్భంలో మనం కుటుంబ నియంత్రణను గూర్చి గట్టిగా ఆలోచించవలసి వుంది. ఏ దేశానికైనా ముఖ్య సమస్య ఆహారం. ఆంధ్రప్రదేశ్ ఆహారం విషయంలో స్వయం సమృద్ధికన్న ఒకపాలు ఎక్కువ స్థాయిలో నేవుంది. అయితే భారతదేశం మొత్తంగా చూసినప్పుడు ఆహారం చాలదు. దేశ జనాభా అంతటికీ ఆహారాన్ని యివ్వవలసిన విధి దేశానిది. మనం మరింతగా ఆహారాన్ని ఉత్పత్తి చేయడానికి పూనుకుంటాం. అయితే జనాభాను అరికట్టకపోతే అదిన్నీ అలా యిబ్బడి ముబ్బడిగా పెరిగిపోతుంటుంది. అందుచేత ఉత్పత్తి వెంపకంలోని లక్ష్యం నెరవేరాలంటే జనాభా పెరుగుదలను అరికట్టవలసివుంది.

"అటు కేంద్ర ప్రభుత్వమూ, యిటు రాష్ట్ర ప్రభుత్వాలూ కుటుంబ నియంత్రణకై ఇతోధికంగా వెచ్చిస్తున్నాయి. తొలి పంచవర్ష ప్రణాళికలో కుటుంబ నియంత్రణ కింద కేటాయింపు రూ. 65 లక్షలు కాగా ద్వితీయప్రణాళికలో రూ. 500 లక్షలు. తృతీయ ప్రణాళికలో రూ. 9500 లక్షలు పెరిగింది. చతుర్థ ప్రణాళికలో రూ. 9500 వెచ్చించాలని ఉద్దేశించారు. గ్రామాలలోను, పట్టణాలలోను ఏర్పాటు చేసిన కుటుంబ నియంత్రణ క్లినిక్కులు తొలి ప్రణాళికలో 147 వుండగా ద్వితీయ ప్రణాళిక నాటికి 1800 లు. తృతీయ ప్రణాళిక నాటికి 8,200లకు పెంచడం జరిగింది. తృతీయ ప్రణాళికాంతానికి ఆంధ్రప్రదేశ్ లో 61 పట్టణ క్లినిక్కులు 306 గ్రామీణ క్లినిక్కులు వెలకొల్పబడ్డాయి. పైగా జిల్లాకు ఒక్కొక్క సంచార శస్త్ర చికిత్సా విభాగంకూడా ఏర్పాటు చేయబడింది. ఇదిగాక హైదరాబాదులో విడిగా ఒక సంచార శస్త్ర చికిత్సా విభాగం కూడా వెంకోల్పడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ అంతగా ప్రాచుర్యంలోనికి రానికారణంగా రాష్ట్ర ప్రభుత్వం 1965 నవంబరు నుంచి పునర్వ్యవస్థీకృత కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి 81 అభివృద్ధి బ్లాకులలో ప్రవేశపెట్టింది. దీని ప్రకారం ప్రతి 10,000 జనాభాకు ఒక అగ్రిలరీ సర్జన్-మంత్రసాని, 20,000 జనాభాకు ఒక కుటుంబ నియంత్రణ పెలు అసిస్టెంటు ఏర్పాటు చేయబడ్డాడు. 1967-68 సంవత్సరాంతానికి ఈ పథకాన్ని యించుమించు అన్ని బ్లాకులలోనూ అమలుపరచాలని ఉద్దేశించారు.

"ఫలితాలు సంతృప్తికరంగా వున్నాయని ఇప్పుడప్పుడే మనం చెప్పలేము. ఇది ఒక జాతీయ సమస్య. ఈ జాతీయ సమస్యను మనం పరిష్కరించాలంటే నిరంతర కృషి అవసరం. ఈ కృషిలో దేశం యావత్తూ పాల్గొని సహకరించాలి. ప్రతి పురుషుడు, ప్రతి స్త్రీ తమ కుటుంబానికి యిద్దరు, ముగ్గురున్న ఎక్కువ పిల్లలు అవసరమని గుర్తించాలి తమ వ్యక్తిగత ప్రయోజనాల దృష్ట్యాకూడా ఈ పరిమితిని అవలంబించేలా చేసుకోవాలి అనేక మంది పిల్లలు వుంటే, సరిగ్గా వారికి విద్యాబుద్ధులు నేర్పించలేక, ఆరోగ్యంగా పెంచలేక, కాలిద్వంతో అలిసిపోవడం వల్ల అట్టి పిల్లలలో వారికి చక్కటి విద్యాబుద్ధులు గరపుతూ, ఆరోగ్యంగా పెంచుతూ, అటు జీవన ప్రమాణాన్ని వారికి అందింపజేయడం ప్రకటుంబానికి క్షేమ ఆనందప్రదమూ. అభివృద్ధి యమూ కాదా? అటు కేవలం వ్యక్తిగత సమస్యమాత్రమే కాదు. తమ ప్రజలకు ఆహారాన్ని, విద్యను అందించగల శక్తి వారిలోనే సుస్థిరమవుతుంది. ఆ విధంగా సమస్త జాతి అభివృద్ధి సాధ్యమవుతుంది. కనుక కుటుంబ నియంత్రణ విషయాన్ని మీరు ఆలోచించాలి. ఇది ఎవరి అవసరమో కాదు. స్వాధీనపరిచుకోవలసిన అవసరం. ప్రభుత్వం ఎంతో ఎక్కువగా జరిగినా యిప్పటి పరిస్థితులలో అది అవసరమే. మారుమూల గ్రామాలకు కూడా యీ ప్రచారం ప్రాకాలి.

కుటుంబ నియంత్రణ పద్ధతులను అమలుపరచటానికి అన్నిటి కన్నా ముందు పిల్లలతండ్రులు, తల్లులు ఆలోచించాలి. మనం ఇప్పుడు

వాయిదాపై ట్రాన్సిస్టర్
నెలకు రు. 25/- వాయిదాపై నలెబిటోన్ ట్రాన్సిస్టర్ లభిస్తుంది. ట్రాన్సిస్టర్ విరిగిపోనట్టి చిన్నసైజు ప్లాస్టిక్ క్యాబినెట్ లో అమర్చబడింది. ధర రు. 165/- మాత్రమే. 2 సంవత్సరాల గ్యారంటీ సంపాదించండి:
TOKYO TELEVISION CO. (ABS)
P.B. No. 1307. DELHI-6.

అమ్మకం
వల్లిమ మూలేడుపల్లిలో ఇండ్లు అమ్మకానికి గలవు.
యజమానితో సంప్రదించండి:
85/86, మూలేడుపల్లి, సికింద్రాబాద్.
ఫోన్: నెం: 75408
(అర్-4804)

సౌత్ సెంట్రల్ రైల్వే
టెండర్ నోటీసు
1-11-1967 నుండి ఒక సంవత్సరం మరియు 3 సంవత్సరాలకు జాతీయేట రైల్వే కాలనీ కన్స్ట్రక్షన్సీకంట్రాక్టుకు తిరిగి టెండర్లు కోరుచున్నారు.
టెండర్లు పిచ్చుకొనే ఆఖరు తేది 8-10-67 మధ్యాహ్నం 1-00 గంటపూర్తి. వివరాలు దిగువ తెల్పిన వారి నుండి పొందవచ్చును
డివిజనల్ మెడికల్ ఆఫీసర్ (1)
సికింద్రాబాద్

వాయిదాలపై ట్రాన్సిస్టర్
వెలకు రు: 265/- మరియు గల ప్రసిద్ధ క్యాబినెట్ గాంచిన "ఎంపిర్ హిందూ" 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ పొందండి. దొరుకుచోటు:
SWISS TELEVISION CO.,
(AB-35) P.O. Box-1320, DELHI-6.

తంతి తపాలాశాఖ
దిగువ తెల్పిన స్పెసిఫికేషన్లప్రకారం సుమారు 20 మెట్రిక్ టన్నుల ఐరన్ వైర్ సరఫరాకు సీలు టెండర్లు కోరుచున్నారు.
మైలుకు 2-12 ఎమ్. డయామీటర్ - 100 పౌన్లు ఐరన్ గాల్వనైజ్డ్ వైర్ - ప్రతి టెండరు వెంట రూ. 50/- స్థానిక పోస్టాఫీసులోగాని లేదా ఈ కార్యాలయంలోగాని చెల్లించి పొందేరోజు అతరవాలి. టెండర్లు సీలు కవరులో వుంచి కవరుపై "ఇ.టి. వైర్ సప్లయి సీలు టెండర్" అని వ్రాసి శ్రీ ఎస్. సేషాద్రి డివిజనల్ ఇంజనీర్ (పి) డిస్ట్రిక్ట్ మేనేజర్, టెలిఫోన్స్, కార్యాలయం, హైదరాబాద్-29 అడ్రసుకు 3-10-67 మధ్యాహ్నం 3-00 గంటల వరకు అందునట్లు పంపవలెను. టెండర్లు 4-10-67 మధ్యాహ్నం 12-00 గంటలకు హాజరయ్యే టెండర్ దార్లు సమక్షంలో తెరుస్తారు. ఇతర వివరాలు, నిబంధనలు. పరగులు, డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్యాలయం. టెలిఫోన్స్, హైదరాబాద్-29 నుండి పొందవచ్చును.
DAVP-711(28)/67.

ఆహార, వ్యవసాయ యంత్రాంగం
సి. డి. అండ్ సోపరేషన్
దిగువ తెల్పిన సరఫరాకు ఛీఫ్ కైరెక్టర్ ఆఫ్ సర్వీస్, ఆహార వ్యవసాయ యంత్రాంగం సికింద్రాబాద్ వారి ఆహార శాఖ, ఆర్థిక సంవత్సరం అనుసరించి ఐదవ క్వార్టర్ నుండి సీలు టెండర్లు కోరబడుచున్నవి.
1. టెండర్ నెం: 24/77/67/ పియుఆర్. III నడుపు తేదీ: 30-9-1967: 31-10-67కు ఆర్డర్ జారీ ఉరక డెలివరీ 17-11-67కు మసూర్ దాల్ 30-10-67కు మసూర్ డెలివరికి ఎ ఎస్ సి స్పెసిఫికేషన్ నెం: 44, 47, 113, 192 కు జాయింటు (పప్పులు, ధాన్యాలు) 241. 84గ మెట్రిక్ టన్నుల పప్పులు.
2. టెండర్ నెం: 24/78/67-పియుఆర్. III. నడుపు తేదీ: 3-10-67: 8-11-67కు ఆర్డర్ దాల్, మసూర్ దాల్ మరియు 24-10-67 కు ఆర్డర్ డెలివరీ చేయుటకు ఎ ఎస్ ఏ స్పెసిఫికేషన్ నెం: 44, 47, 192 కు జాయింటు (పప్పులు, ధాన్యాలు) 49 మెట్రిక్ టన్నుల పప్పులు.
3. టెండర్ నెం: 24/79/67-పియుఆర్-3 నడుపు 4-10-67: 11-11-67కు ఆర్డర్ దాల్, 25-11-67కు ఆర్డర్ దాల్ డెలివరీకు ఎస్సి స్పెసిఫికేషన్ నెం: 44, 48కు జాయింటు తేదీ 14 639 మెట్రిక్ టన్నుల పప్పులు.
గడువు తేదీలో మధ్యాహ్నం 3-00 గంటలవరకు టెండర్లు తీసుకోబడును 1.5 అంశములకు టెండర్ హామీ రు: 10/- మరియు 2 అంశాలకు టెండర్ హామీ రు. 8/- మరియు కలదు రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపబడిన సేవా సంస్థలు మరియు రాష్ట్ర సంస్థలు మాత్రమే టెండర్లు వేయగలరు. ఇతర వివరాలకు 13-9-67, 20-9-67 ఇండియన్ ఎక్స్ప్రెస్ చూడండి.
DAVP-537(821) 67.

"దక్షిణ వియత్నామ్ తటస్థ రాజ్యమైనా రష్యాకు సమ్మతమే"

సోవియట్ నాయకుడు బ్రెజ్నేవ్ ప్రకటన

మాస్కో, సెప్టెంబర్ 17 (రాయిటర్) ఉత్తర వియత్నామ్‌కు వేరుగా దక్షిణ వియత్నామ్ తటస్థ రాజ్యంగా ఉండదలచినా తమకు సమ్మతమేనని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అధినేత బ్రెజ్నేవ్ నిన్న వ్యక్తంచేశారు.

వియత్నాంలో దళాల రాజకీయ పక్షమైన జాతీయ విమోచనోద్యమ సంఘటన కార్యక్రమం ప్రతిని తనకు అందజేసిన సందర్భంలో ఆయన యిలా అన్నారు.

దక్షిణ వియత్నామ్‌ను స్వాతంత్ర్య ప్రజాస్వామ్యం, శాంతికల తటస్థ రాజ్యంగా రూపొందించేందుకై జరిగే పోరాటంలో తమ పక్షం ప్రధానపాత్ర వహించగలదనడంలో సందేహంలేదు.

దక్షిణ వియత్నామ్‌లోని అన్ని తరహాలవారికి అంగీకార యోగ్యమైనదిగా ఆకర్షణీయమైనదిగా ఉన్నదని ఆయన అన్నారు.

దక్షిణ వియత్నామ్ విమోచనోద్యమ సంఘటనకు అమెరికన్లతో పోరాడేందుకు రష్యా పక్షలవిధాలా సహాయం కొనసాగించగలదని ఆయన అన్నారు.

బ్రిటన్‌లోని రష్యన్ విద్యార్థిని నిర్బంధంగా మాస్కోచేర్చే యత్నం

విమానాశ్రయంవద్ద పోలీసులు అటకాయింపు

లండన్, సెప్టెంబర్ 17 (ఎ.పి.,పి.టి.ఐ) మాస్కో వెళ్ళనున్న విమానంనుండి ఒక రష్యన్ శాస్త్రవేత్తను బ్రిటిష్ పోలీసులు తీసుకొని వెళ్ళడంపై బ్రిటన్, సోవియట్ యూనియన్ల మధ్య తీవ్ర వివాదం చెలరేగింది.

రష్యన్ శాస్త్రవేత్తను సోవియట్ దౌత్యకార్యాలయోద్యోగులు కొందరు ఎత్తుకొని పోయారని వారు చట్ట విరుద్ధంగాను, దౌర్జన్యంగాను ప్రవర్తించారని బ్రిటన్ ఆరోపించింది. ఈ శాస్త్రవేత్తను విమానాశ్రయంనుండి తీసుకొని వస్తుండగా వారు ఆటంక పరిచారని కూడా బ్రిటన్ ఆరోపించింది.

ఈ శాస్త్రవేత్త పేరు వ్లాడిమిర్ ట్కాచెంకో. ఆయన వయస్సు 25 సంవత్సరాలు ఆయన ఇప్పటికి బ్రిటన్ అధికారులతోనే ఉండాలని అనుకొంటున్నట్లు చెపుతున్నారని, ఆయనకుచికిత్స జరుగుతున్నదని బ్రిటన్ వ్రాయటంలేదు.

లండన్‌లోని సోవియట్ దౌత్యాధికారిని విదేశాంగశాఖ కార్యాలయానికి పిలిపించి ఒక చిఠినపత్రం అందజేశారు.

సోవియట్ దౌత్యాధికారికూడా బ్రిటిష్ ప్రభుత్వానికి తనదేశం నిరసనను తెలియజేశారు.

శాస్త్రవేత్త ప్రస్తుతం రహస్య స్థలంలో ఉన్నారు.

బూరులకు పి. సి. సి. శ్రద్ధాంజలి

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (పిఎన్ఎస్) పూర్వ హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి, కేరళ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మాజీ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు మృతికి సంతాపం ప్రకటించడానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ ఆధ్వర్యాన నేడు ఇక్కడ బహిరంగ సభ జరిగింది.

సభకు పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ కాసాని వెంకటరత్నం అధ్యక్షత వహిస్తూ డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు ఆంధ్రప్రదేశ్ అవతరణకోసం కృషిచేసిన ప్రముఖులలో ఒకరని అన్నారు. డాక్టర్ రామకృష్ణరావు సేవానిరతికి జోహార్లు అర్పించారు.

సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కేంద్రమంత్రి ప్రతిపక్ష నాయకులు డాక్టర్ రావు రాష్ట్రానికి, దేశానికిచేసిన సేవలనుప్రస్తావించిఆయనను బహుముఖాలా పొగిడారు. గాంధేయ రాజకీయపద్ధతిగానుసరించారని కూడా పేర్కొన్నారు. శ్రీమతి పి తుళ్ళశ్రీబాయి సంతాపం వ్యక్తంచేస్తూ డాక్టర్ బూర్గుల రామకృష్ణరావుకు నగరంలో స్మారక చిహ్నం నెలకొల్పాలని సూచించారు.

ఉపన్యాసాలు అనంతరం పి సి సి లు డాక్టర్ బూర్గుల మృతికి సంతాపం ప్రకటిస్తూ సానుభూతి తీర్మానం ప్రవేశపెట్టారు.

ఖాదీ సమితి సంతాపం

హైదరాబాద్ ఖాదీ సమితి ప్రస్థిలబోర్డు సభ్యులు నేడు అక్కడ సమావేశమై [illegible] సానుభూతి తీర్మానం ప్రవేశపెట్టారు. [illegible] హైదరాబాద్ రాష్ట్ర మాజీ [illegible] మంత్రి శ్రీ తిరుమలరావు మీద అస్థిమత పరిచారు. సమావేశానికి మాజీ న్యాయవాది రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శ్రీ జానకీప్రసాదరావు, దేశాయ్ కలరు.

శ్రీ వెంకటేశ్వర లైబ్రరీ రీడింగ్ రూము కమిటీ వారు నిన్న సభను నేడు సమావేశమై డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు మృతికి శ్రీ కాసం ప్రకటించారు. యూనియన్ కేబినెట్ సభ్యులు మరియు సమావేశమై డాక్టర్ బూర్గుల మృతికి సంతాపం ప్రకటిస్తూ సానుభూతి తీర్మానం చేశారు.

'లీడర్' పత్రిక మూసివేతపై దర్యాప్తు అవసరం

జర్నలిస్టుల సమాఖ్య అభ్యర్థన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (యు. ఎన్. ఐ)

అలహాబాద్‌లో "లీడర్" అనే ఇంగ్లీషు దినపత్రిక మూసివేతకు దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు జరపాలని అఖిల భారత పార్లమెంటరీ జర్నలిస్టుల సమాఖ్య కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరినది.

హైదరాబాద్‌లో "గోలకొండ పత్రిక" కలకత్తాలో "లోకమాన్య" అనే దినపత్రిక మూసివేత తీవ్రమైన వివాదమునకు కార్యవర్గం జారీ చేసిన ప్రకటనలో చెప్పారు.

ప్రభుత్వానికి ఢిల్లీ పత్రికా సిబ్బంది సమాఖ్య నిరసన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 యు ఎన్.ఐ

ఢిల్లీ వార్తాపత్రికా సిబ్బందిసమాఖ్య అధ్యర్యాన కార్మిక మంత్రిత్వశాఖ కార్యాలయం ఎదుట ప్రదర్శనలు జరపడానికి అనుమతి నిరాకరించినందుకు హోమ్‌శాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. సి. శుక్లాకు సమాఖ్య నేడు అభినందన తెలిపినది.

జర్నలిస్టేతర పత్రికా సిబ్బంది వేజ్ బోర్డు సిఫార్సులపై పరిశీలనను సత్వరంగా ముగించాలన్న కోర్కెపై ఉద్యోగులు చేపు ప్రదర్శన జరపడానికి మొదట అనుమతి ఇచ్చి, ఆ తర్వాత రెండు గంటలలోగా ఉపసంహరించుకున్నారని సమాఖ్య జారీ చేసిన పత్రికా ప్రకటనలో వివరించారు.

ప్రభుత్వ నిర్ణయం "నిరంకుశత్వంగాను, ప్రజాస్వామిక విరుద్ధంగాను." ఉన్నదని ఆ ప్రకటనలో అన్నారు.

అశోకచక్ర బహుమతులకు కొత్త పేర్లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

భారతప్రభుత్వం ఇటీవల చేసిన నిర్ణయం ప్రకారం అశోకచక్ర బహుమతులకు కొత్తపేర్లు యిచ్చారు. అశోకచక్ర 1వ తరగతికి అశోకచక్రాలనీ, అశోకచక్ర 2వ తరగతికి కీర్తిచక్రాలనీ అశోకచక్ర 3వ తరగతికి శౌర్యచక్రాలనీ పేరు పెట్టారు.

సైన్యం, నౌకాదళం, విమానదళం శాఖలకు అధికారులూ యితరులూ, ప్రాంతీయ సైన్యం, భారత సైన్యం శాఖలకు రిజర్వ్ దళాలకు చెందిన అధికారులూ యితరులూ ఈ పతకాలను పొందటానికి అర్హులు.

గాయపడినవారు శాఖలకు సర్వీస్ సభ్యులు. సివిలియన్ ప్రజలు కూడా ఈ బహుమతులు పొందవచ్చును.

చలనచిత్ర సహాయక సంస్థ పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

భారత ప్రభుత్వం చలనచిత్ర సహాయ సంస్థను పునర్వ్యవస్థీకరించారు. [illegible] సమాఖ్య అధ్యక్షులు శ్రీ లోపలే [illegible] పలు [illegible] కార్యదర్శి శ్రీ [illegible] చిత్ర సమాఖ్య అధ్యక్షులు శ్రీ [illegible] [illegible] శ్రీ [illegible] భారత చలనచిత్ర సమాఖ్య అధ్యక్షులు శ్రీ [illegible] [illegible] సంఘ కార్యదర్శి శ్రీ బి. వి. పరాంజపే, ఈ సంస్థ అధ్యక్షులు. ఇతర సభ్యులు నియామకం త్వరలోనే జరుగుతుంది. కొత్త అధ్యక్షుల నియామకం జరిగే వరకు ప్రస్తుత అధ్యక్షులుగా నున్న శ్రీ ఎస్ డి భట్ ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.

హైదరాబాద్ రేసెస్:

నిజామ్స్ కప్ పోటీలో ప్రొఫెసర్ గెలుపు

హైదరాబాద్, సెప్టెంబర్ 17

హైదరాబాద్ రేసెస్‌లో ముఖ్యమైనదిగా భావించే నిజామ్స్ గోల్డ్ కప్ మ్యాచ్ ప్రొఫెసర్ నేడు గెలుచుకొన్నది. రేసులో గమ్యాన్ని ముందు కొరుకొన్న "లాయలిస్ట్" పై స్వారీ చేసిన వ్యక్తి ప్రకటనపట్ల "ప్రొఫెసర్"సు స్వారీ చేసిన జోసెఫ్ కెప్టన అభ్యంతరాలను నిర్ణేతలు అంగీకరించడంతో "ప్రొఫెసర్" గెలిచినట్టుగా ప్రకటించారు.

నేటి పోటీలకు పంపేమాడిన వారిలో పలువురు తాము ఆశించిన "ప్రొఫెసర్"ను "లాయలిస్ట్" అధిగమించటంతో హతాశులై టిక్కెట్టు చించి పారవేశారు. చివరకు "ప్రొఫెసర్ గెలిచినట్లుగా నిర్ణేతలు ప్రకటించడంతో వారంతా క్రిందపారవేసినటి కెట్లు ముక్కలను పొగుచేసుకోవలసి వచ్చింది.

నేటి ఆరుపోటీలలో ఒక్క దానిలో మాత్రమే ప్రేక్షకులు ఆశించిన గుర్రం గెలిచింది.

జోసెఫ్ స్వారీచేసిన రెండుగుర్రాలు గెలచినవి. శిక్షకులలో శివన్ శిక్షణ ఇచ్చిన రెండు గుర్రాలు గెలచినవి.

"ప్రొఫెసర్" యజమానికి నిజామ్ స్వయంగా కప్పును ప్రధానంచేశారు. నేటి పోటీల ఫలితాలు దిగువ విధంగా ఉన్నాయి:-

కర్నూలు స్టేట్ (1000మీ):-మిలటరీ రోడ్ (జయవంత్)-1 వ 5 గ్లో (రావు)-2వ విన్నింబుల్ (రోడరిగ్స్) 3, వర్లెల్ (తుకారామ్)-4 టోటో 22-60 గెలుపు 12-50 15-50 స్థానాలకు.

పోర్ శాస్ట్ 138 క్విసెల్లా 62-60. కాజీపేట్‌స్టేట్ (1600మీ) ధనరాజ్ (రిడరిగ్స్)-1, సుల్తాన్ పౌరోజ్ (అహమద్)-2. హామ్‌దమ్ (డి-సింగ్)-3, పుడ్‌కట్టలే (ఫాలి)-4 టోటో-గెలుపు నకు-17, స్థానాలకు 10, 13. పోర్ కాస్ట్ 124, క్విసెల్లా 80-50.

కృష్ణాస్టేట్ (1600మీ): పోహుబీ ఓసెఫ్-1, ఫెర్ ఫ్లయి (రావు)-2 సుల్తాన్ పర్విజ్ (దరబాల్)-3 ఫ్రామెంకో (ఎస్. రెడ్డి)-4.

టోటో-గెలుపునకు 9-50 స్థానాలకు 9-50 14 పోర్ కాస్ట్-361-50 క్విసెల్లా-122.

బెంగుళూర్ కప్: (1400మీ): ఫెఫియా (శంకర్)-1. యువర్ హైనెస్ (రావు)-2 రాయల్ లాన్సర్ (పా)-3 శత్రుసూత్ (అహమద్)-4.

టోటో-గెలుపునకు 8-50, స్థానాలకు 6-50. 10 పోర్ కాస్ట్ 98-50, క్విసెల్లా 47.

నిజామ్‌కప్ (2000మీ):-ప్రొఫెసర్ (జోసెఫ్)-1 రామలింక 2 ఫ్లీట్ విన్ (డి సౌజ్)-3, గిరిజ (ఫాలి)-4.

టోటో:- గెలుపునకు 8-50 స్థానాలకు 7-50, 14-50, పోర్ కాస్ట్-60, క్విసెల్లా 86.

చార్మినార్ స్టేట్:- (1400మీ):-ఫిస్ పైలట్ (డిసింగ్)-1: సెల్సస్ (ఫాలి)-2, సుల్తాన్ ఫెరోజ్ మార్టల్ 3 శక్తిమాన్ (రావు)-4 టోటో-గెలుపునకు 18, స్థానాలకు, 6-50. 6-60 9, పోర్ కాస్ట్ 39, క్విసెల్లా 17-60.

న్యూయార్క్‌లో ధర్మతేజ దంపతుల జామీను ధనంజప్తు

న్యూయార్క్, సెప్టెంబర్ 17 (పి. టి. ఐ.)

డాక్టర్ ధర్మతేజ, ఆయన భార్య చెరి పదివేల డాలర్లకు ఇచ్చిన జామీను ధనం జప్తు చేయాలని న్యూయార్క్ ఫెడరల్ డిస్ట్రిక్ట్ జడ్జి శుక్రవారంనాడు ఆదేశించారు.

విశిష్టతని భారతదేశానికి పంపించాలన్న భారత ప్రభుత్వం కోరికపై ఈ కోర్టులో నిజాలను ఇరుగుతుండగా, వారిద్దరు స్విట్జర్‌ల్యాండ్‌కు పారిపోయినట్టు తెలిసింది.

నిర్దిష్టరిస్థితి వారెంటు జారీ చేయడంతో సహా ఇతర చర్యలు నైతిక బాధ్యత అని భారత ప్రభుత్వం అమెరికా అధికారులను సత్వరంగా కోరనున్నదని తెలుస్తున్నది.

ఈ దంపతులు నిజంగా పారిపోకుండా అమెరికాలోనే వదిలి ఒక చోట దాగుకొని ఉన్నట్టయితే వారు భయపడడానికి, వారు నిజంగానే పారిపోయినట్టయితే ఇక తిరిగి ఈ దేశానికి రావడానికి వీలులేకుండా చేయడానికి ఈ చర్య ఉపయోగపడుతుంది.

రాష్ట్రంలో ఈనెల 26న ఎన్.జి.వో ల ప్రదర్శన

కేంద్ర ఉద్యోగులతో సమానమైన కిరుపుభత్యం కోసం ఆందోళన

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (పి టి ఐ)

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువు భత్యంతో సమానమైన కరువుభత్యం చెల్లించాలని కోరుతూ రాష్ట్రంలో ఎన్.జి.వోలు ఈనెల 26వ తేదీన ప్రదర్శనలు జరుపుతానని యన్.జి.వోల సంఘ నాయకుడు శ్రీ ఏ. శ్రీరాములు నేడు ప్రకటించారు.

దారిద్ర్య నిర్మూలనకు మీనన్ సూచన

(1వ పేజీ తరువాయి)

ఆహారసమస్యనుపరిష్కరించాలనియన సూచించారు.

మనదేశంలోఉద్యోగుల కరువుభత్యం సమస్య చిత్రంగా ఉన్నదని శ్రీ కృష్ణ మీనన్ అన్నారు. 1936 సంవత్సరంలో ధరల స్థాయినిబట్టే వేతనాన్ని లెక్కకట్టే పద్ధతిని ఇకనైనా విరమించాలనీ, ప్రస్తుత జీవనవ్యయం నిత్యావసర వస్తువులధర స్థాయి ప్రాతిపదికపై లెక్కకట్టి వేతనం చెల్లించాలని ఆయన అన్నారు.

కరువుభత్యం పెంచడమే తడవుగా నిత్యావసర వస్తువులధరలు పెరుగుతూ పోతే లాభంలేదనీ ఉద్యోగుల సమూలు ఇకనైనా కరువుభత్యసమస్యనువాస్తవ పరిస్థితులదృష్ట్యా పరిశీలించాలని శ్రీకృష్ణ మీనన్ అన్నారు. అందుకే ప్రభుత్వం తన ఉద్యోగులకు నిత్యావసరవస్తువులు సరఫరాచేయాలని తానుసూచించానని ఉద్యోగులకు కావలసినది రోజెడునింగాడుబ్బు కాదనీ, వారికి కావలసినది నిజవేతనాలనీ ఆయన అన్నారు. కూడూ, గుడ్డా, ఉండడానికి ఇల్లూ, బ్రతుకడానికి నీరు, పిల్లలకుచదువు, ఆరోగ్యాభిషేకరువైద్య సదుపాయం ఇది సమకూర్చి అ తరువాత ఎంతో కొంత మూలవేతనం ముట్టజెప్పగల్గితే, ధరల పెరుగుదలవల్ల ఉద్యోగులకు ఎట్టి హానికలుగదని కృష్ణమీనన్ అన్నారు.

ధరలు పెరుగుదలను అరికట్టడానికై ధరలను లాభాలను స్థంభింపజేయాలని శ్రీ మొరార్జీదేశాయి తనిపాదనను కృష్ణమీనన్ నిశితంగా విమర్శించారు. నిత్యావసర వస్తువుల పంపిణీ బాధ్యత ప్రభుత్వం చేపట్టినవాడు ధరల పెరుగుదలను అరికట్టవచ్చునీ, ప్రభుత్వం అవలంబిస్తున్న 'తిప్పుమెత్తే' ద్రవ్యవిధానాలవల్ల మన ఆర్థిక వ్యవస్థ ఈ విధంగా తయారైనదనీ, రూపాయవిలువ తగ్గించి దేశానికి అరిష్టాన్ని తెచ్చిపెట్టిన శక్తులు ఇంకా అధికారం చలాయిస్తున్నాయనీ, ఈ విధానం ఘోరంగా విఫలమైనదనీ ఎగుమతులు పెరుగకపోవడమేగాక దిగుమతులకై చెల్లించాల్సిన మొత్తం పెరిగినదనీ, నిరుద్యోగం మరింత అధికమైనదనీ ఇదేదో విదేశాల నుండి అప్పులు తెచ్చుకొనడం మాత్రమే కాదని మన దేశ భవిష్యత్తునే కాకట్టు పెట్టడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

"రూపాయివిలువ తగ్గించువల్ల ప్రపంచస్థాయిలో భారతీయుల విలువ" లు తగ్గిపోయినదని ఆయన అన్నారు.

రూపాయివిలువ తగ్గించువల్ల గణనీయమైన పలితాలేవీ కలుగలేదని శ్రీ మొరార్జీ అమెరికా వెళ్ళి అక్కడ ప్రకటించాల్సిన అవసరమేమి ఉన్నదని శ్రీ మీనన్ ప్రశ్నించారు. "ఈ మాట చెప్పడానికి ఆయన అమెరికా వెళ్ళాలా ఆ ఒప్పుకు వేదేదో, ఈదేశంలోనే ప్రజల ముందు ఎందుకు ఒప్పుకోరాదు?" అని ఆయన ప్రశ్నించారు.

మధ్యతరగతి ఉద్యోగులు తాము కార్మికులలోఒకరమనీ, కార్మిక వర్గంలో భాగమని భావించాలనీ, దేశంలో రెండే రెండువర్గాలు ఉన్నవి. ఒకటి శ్రమజీవుల వర్గమనీ మరొకటి వారికై ఆధారపడి జీవించే పరాన్నభుక్కుల వర్గమనీ ఆయన అన్నారు.

ప్రభుత్వోద్యోగులకు పొరపాట్లు నిరాకరించడంవల్ల ప్రజాస్వామ్యానికి హానికలుగుతుందనీ స్వేచ్ఛఅనేదిపోలింగ్ కేంద్రానికివెళ్ళి వోటుపేయడం వరకే పరిమితమైతే అది స్వేచ్ఛ ఎలాఅవుతుందని ఆయన ప్రశ్నించారు.

అ తకుపూర్వం ఎస్.జి.వో. లవంతం అధ్యక్షుడు శ్రీ వి. శ్రీరాములు ప్రసంగిస్తూ ప్రభుత్వోద్యోగులప్రధాన డిమాండ్ల మాపళి హేయమైనదనీ ప్రధాన డిమాండ్ల మాపళి వేరు తో ప్రభుత్వోద్యోగుల ప్రాథమిక హక్కులను సైతం అపహరించి హక్కుని అధోగతికి దిగజార్చారని అన్నారు.

"వేతనాలు—ధరలు" అనేఅంశంపై పుస్తకరచయిత శ్రీ మోహన్ సేన్ ప్రసంగిస్తూ ద్రవ్యోల్బణానికి వేతనాల పెరుగుదల కారణం కాదని అన్నారు ఆయన తన వాదనను రుజువు చేయడానికై రిజర్వు బ్యాంకు ప్రకటించిన గణాంక వివరాలను ఉదహరించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ వేతనమిషన్ నివేదికను నిశితంగా విమర్శించారు.

దేశ ఆర్థిక దుస్థితిని గురించి కావన సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు వివరించారు.

ప్రధాని ఇందిర సూచన

(1 వ పేజీ తరువాయి)

నొక్కి చెప్పారు.

వాటులావద్ద భారత, చైనా సైనికులకు మధ్యజరిగిన సంఘర్షణ "అత్యవేళానికి మాత్రమే పరిమితమైన సంఘటన" అని ప్రధాని చెప్పారు.

ఈవిషయంపై వచ్చిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ రెండు దేశాల సైన్యాలు ఒకటి కకి ముఖంగామరొకటి నిలచియున్న స్థితిలో ఎప్పుడు ఘర్షణ జరుగుతుంది. దీనికి మనం అంత కంటె ఎక్కువ ప్రాముఖ్యతఇవ్వవలసిన అవసరం లేదుఅని ఆమె చెప్పారు.

శ్రీ మొరార్జీదేశాయి ఇటీవల వాషింగ్టన్‌లో "రెండు చైనాలు" గురించి మాట్లాడడంపై ప్రశ్నించగా ఆయన ప్రకటన పూర్తిపాఠాన్ని తాను చూడలేదని సమాధానమిచ్చారు.

దేశభాషా పత్రికల ప్రాముఖ్యత

దేశభాషా పత్రికలకు అత్యధిక ప్రాముఖ్యత ఉన్నదనీ,ప్రధాని చెప్పారు వాటికి నిర్వహించాలా సహకరించడానికే ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆమె అన్నారు. ప్రజాభిప్రాయాన్ని రూపొందించడంలో దేశభాషా పత్రికలు అతర సార్థ్యమైన పాత్రను నిర్వహిస్తాయని ఆమె చెప్పారు.

దేశంలో ఒకరకమైన నిస్పృహ కన్పిస్తున్నదని. దీనికారణ మేమిటో తనకు అర్థంకడం లేదని. దేశం అత్యంత తీవ్రదశలో నున్నదని ఏ వర్గమూ దేశానికి కాపాడుటంటి దశ ఎప్పుడో ఒకప్పుడు తప్పదని ఆమె చెప్పారు.

ఈ సందర్భంలో ఆమె బంద్‌లను గురించి ప్రస్తావిస్తూ, వాటివల్ల ప్రజలకు మేలు జేకూరదని చెప్పారు.

పత్రికలు ప్రయోజనాత్మకమైన పాత్ర నిర్వహిస్తున్నాయనీ ఆమె అభినందించారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవలసిన అవశ్యకత గురించి ఆమె నొక్కి చెప్పారు.

అమ్మకం అమ్మకం
అందమైన రంగులు, అధునాతనమైన నమూనాలలో అధికసంఖ్యలో గలవు.
గబ్బర్ చీరెలు రు: 37 15 పైసలు
వెంకటగిరి చీరెలు రు: 11-95 పైసలు
న్యూ పోచంపల్లి చీరెలు రు: 9-95 పైసలు
టమాటమ్ బెడ్ షీట్స్ రు: 4-95 పైసలు
వేడ కొనండి:
ఆంధ్ర హ్యాండ్‌లూమ్ సెంటర్
నాంపల్లి స్టేషన్ ఎదుట. హైదరాబాద్-బస్: 54180
(JAMSHEED)

వివాహములు, అన్ని శుభకార్యములకు
అందమైన "వోణి"
మరియు ఘనమైన సూటింగులకు
ఫ్యాషన్
పార్క్ లేన్, ఫోన్:72258:సికిందరాబాద్
స్త్రీ పురుషులకు నమ్మకమైన టైలరింగ్

మైసూరు కమర్షియల్ యూనియన్ లిమిటెడ్
యస్వంతపూర్-బెంగుళూరు
వారు
గణేష్ ఏజన్సీస్
3-5-1111/7, రాజ్ మొహల్లారోడ్,
పోలీసుక్వార్టర్స్ ఎదుట-హైదరాబాద్-ఫోన్: 46084
వారిని
వ్లయిపుడ్స్, బేకర్స్, చిప్‌బోర్డ్స్,
ప్లస్ తలుపులు మొదలగువాటికి ఆంధ్రప్రదేశ్ అంతటా సోల్ సెల్లింగ్ ఏజంట్లుగా నియమించారని తెల్పుటకు సంతసించుచున్నారు.
(TRUPIX)

శస్త్రచికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒకవేళ మీరుచిన్నతనంలో చెడుగా తిరిగినను లేక వయసు దాటిన కారణంగా బలహీనతగా మరియు అనేక విధములుగాను సాధారణమైన మందులను తీసుకొనుటవలన రోగము వయముగాక విసుగుచెందిన యెడల ఈ దిశమే ప్రఖ్యాతిగాంచిన
డా॥రాయ్ గవర్నమెంట్ రిజిస్టర్డ్ స్పెషలిస్టు
చాలావిధములైన గుప్తరోగములను నయము చేసిన వారిని కలుసుకొని పోగొట్టుకున్న శక్తిని ఆరోగ్యమును యౌవనమును సుమారు 24 గంటలలో పొంది తమ జీవితమును సుఖవంతము చేసుకొనుడు
నరములయొక్క బలహీనతనుండి వల్ల నేకాక విద్యుద్వుక్తి యంత్రముల వలనకూడా బాగు చేయబడును. దీనివలన అతిత్వరలో విశ్రాంతిపొందగలరు.
సంప్రదించు సమయము: ఉ॥ గం॥ 8-00 నుండి గం॥ 1 సా॥ గం॥ 4 నుండి 9-00
రాయ్ మెడికల్ హాల్
1వ అంతస్తు, సెంట్ మేరీస్ రోడ్ మనోహర్ టాకీస్ సమీపమున
సికిందరాబాద్
(అర్ - 199)

భువనగిరి. ఛైర్మన్ మార్కెట్ కమిటీ కార్యాలయం
నెం. 1025 తేది. 14-9-67
చిప్ టెండర్ నోటీస్
పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీలు, సి. డబ్ల్యు. ఎ మరియు జిల్లా పరిషత్‌లలో రిజిస్టరయిన కంట్రాక్టర్ల నుండి సీలు టెండర్లు కోరబడుచున్నవి.

వ.సం.	పని పేరు	కంట్రాక్టు ప్రైకం	కంట్రాక్టు స్వరూపం	ధరావతు	పూర్తి చేయు టెండర్ షెడ్యూల్ వలసినదినము	సరి	టెండర్ ఫారాలు సరఫరాకు వలసిన తేదీ	టెండర్లు ఇచ్చు తేదీ
1.	2.	3.	4.	5	6.	7.	8.	9.
1.	మార్కెట్ కమిటీ ఆఫీసు భవ

గత 6 మాసాలలో కేంద్రప్రభుత్వం సాధించిన విజయాలు

గడ్డురోజులు గడిచిపోయాయని ప్రధాని, చవాన్, దినేష్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (యు.ఎన్.ఐ)

రాబోయే ఆరు మాసాలలో కేంద్ర ప్రభుత్వం అనేక సమస్యలను విజయవంతంగా ఎదుర్కొనగలిగిందని, భవిష్యత్తుకూడా చాలా ఆశావహంగా ఉందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ హోమ్ మంత్రి శ్రీ వై. బి. చవాన్ బాహ్య వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్ సింగ్ యు. ఎస్. ఐ. ఇ పేర్కొన్నారు.

గత ఆరు మాసాలలో కేంద్ర ప్రభుత్వం ఎదుర్కొన్న సమస్యలు స్వాతంత్ర్యానంతర భారతదేశ చరిత్రలో అత్యంత క్లిష్టమైనవని వారు అన్నారు.

గత మార్చిలో అధికారాన్ని చేపట్టినప్పుడు దేశం అస్థిర పరిస్థితులు నెలకొంటున్నది అది ఏమవుతుందో తెలియని పరిస్థితి, కాని ఇప్పుడు అట్టిస్థితి తొలగిపోయింది-అని ప్రధానిఅన్నారు.

దుర్దినాలు ఇక గడచిపోయినట్లేనని హోమ్ మంత్రి శ్రీ చవాన్ అన్నారు.

ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజల కనీస అవసరాలను తీర్చడం సాధ్యం కాగలిగిందని వాణిజ్యమంత్రి శ్రీ దినేష్ సింగ్ అన్నారు.

నిర్ణయాలకు రాలేక పోవడం, కాంగ్రెసేతర ప్రభుత్వాలపట్ల దుస్సహనిరాదరం వేలం నిరాధారమైన ఆరోపణలని ప్రధాని, లమె లనుచరులు అన్నారు.

ముమ్ముందు కూడా ఇబ్బందులను అధిగమించి ముందుకు పోగలమన్న విశ్వాసమేర్పడింది. లని ప్రధాని అన్నారు.

కొన్ని ప్రాంతాలలో అనావృష్టి కారణంగా ఏర్పడిన సంక్షోభాన్ని దేశం విజయవంతంగా ఎదుర్కొనగలిగినందుకు ప్రధాని తన హర్షాన్ని ప్రకటించారు.

[illegible] తయారైన [illegible] ఈ అగ్ని పరీ[illegible] ఆమె అన్నారు.

[illegible] గుర్తింపు [illegible] కలదని ఆమె [illegible]

[illegible] రాష్ట్రం సమస్యలు [illegible] అయినా, రాష్ట్రాలకు పూర్తి సహకారం ఇవ్వగలమన్న నమ్మకం కేంద్రం కట్టుబడి ఉందని, ఆ హామీని పూర్తిచేయడం జరుగుతూనే ఉన్నదని ప్రధాని అన్నారు.

రాష్ట్రాలమధ్య వివాదం చూపుతున్నట్టు వస్తున్న ఆరోపణ నిరాధారమని ఆమె ఖండించారు. రాష్ట్రాలకు సమృద్ధిగా సహాయం చేయలేక పోవడానికి కారణం వనరులలోటు మాత్రమేగానీ మరొకటి కాదని ఆమె స్పష్టపరచారు.

కేంద్ర మంత్రివర్గం విభేదాలపై ఖండన

కేంద్ర మంత్రివర్గంలో విభేదాలున్నాయన్న వదంతులను ఆమె ఖండించారు. ప్రస్తుత మంత్రివర్గం ఎంతో సమైక్యంగా పరిపాలనా బాధ్యతలను నిర్వహిస్తున్నదో అదివరకే మంత్రివర్గం కూడా అంత సమైక్యంగా వ్యవహరించలేదని ప్రధాని అన్నారు. అయితే ఒకరితో మరొకరికి అభిప్రాయభేదాలు ఉండడం సహజమనికూడా ఆమె అన్నారు.

"ఎవరినీ సంప్రతించకుండా ఏదైనా చేస్తే త్వరపడి పని చేస్తున్నామంటారు. సంప్రతిస్తే అటూఇటూ ఊగిసలాడుతున్నామంటారు. నామట్టుకుడబ్బ లోఒక నిర్ణయానికివస్తాను. కానిసువిశాలమైన దేశాన్ని వెంట తీసుకొని పోవలసి ఉంటుంది. కాబట్టి అలాగనుసరిస్తుంది-" అని ప్రధాని తన విమర్శకులకు సమాధానం చెప్పారు.

శ్రీ చవాన్ తమ అభిప్రాయం చెప్తూ ప్రభుత్వం మొట్టమొదట ఎన్నికల అనంతరం కేంద్ర [illegible] ప్రతిని అవగాహన చేసుకోవడం ప్రధాన పరిణామ భావించుకున్నదని అన్నారు. కాంగ్రెసేతర ప్రభుత్వాలు వైఖరి వల్ల రాష్ట్ర కేంద్ర సంబంధాలపై దృష్టిని కేంద్రీకరించవలసి వచ్చిందని అన్నారు.

రాజ్యాంగ బద్ధమైన [illegible] పరస్పర సహకారంతో పరిపాలనా సమస్యలు పరిష్కరించడం సాగిస్తున్నామని [illegible] అనుభవం అందరికీస్పష్టంగా కన్పిస్తూనే ఉన్నదని ఆయన అన్నారు.

ఎన్నికల తర్వాత [illegible] కొంత కాలంలో అనిశ్చిత పరిస్థితి నెలకొన్నదని [illegible] సాధారణ పరిస్థితి నెలకొల్పడం సాధ్యమైనదని [illegible] అన్నారు.

ప్రభుత్వం [illegible] లో [illegible] పరిపాలనలో [illegible] అవగాహన చేసుకోవడం ప్రధాన పరిణామ భావించుకున్నదని అన్నారు. కాంగ్రెసేతర ప్రభుత్వాలు వల్ల రాష్ట్ర కేంద్ర సంబంధాలపై దృష్టిని కేంద్రీకరించవలసి వచ్చిందని అన్నారు.

[illegible] తమ అభిప్రాయం [illegible] ఆరోపణ నిరాధారమని ఆమె ఖండించారు. రాష్ట్రాలకు సమృద్ధిగా సహాయం చేయలేక పోవడానికి కారణం వనరులలోటు మాత్రమేగానీ మరొకటి కాదని ఆమె స్పష్టపరచారు.

భారతవైమానికదళానికి కెనడా విమానం బహూకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

పాలం విమానాశ్రయంలోని వైమానిక దళానికి చెందిన వస్తు ప్రదర్శనశాలకు కెనడా ప్రభుత్వం లిస్టాండర్ విమానం బహుమానంగా పంపింది. భారతదేశంలోని కెనడా హైకమీషనర్ శ్రీ డి.సి. రిచ్ ఈ విమానాన్ని వైమానికదళ ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున్ సింగ్‌కు లాంఛనప్రాయంగా అందచేశారు. పూర్వం ద్వితీయ ప్రపంచసంగ్రామ సమయంలో భారత వైమానికదళం బర్మాలో జరిగిన యుద్ధంలో పాల్గొన్నప్పుడు మొట్టమొదటిసారిగా ఈ విమానాన్ని ఉపయోగించడం జరిగింది. ఈ విమానం బహూకరించ నందుకు ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున్ సింగ్ కెనడా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రభుత్వం కెనడాకు ఒక లిబరేటర్ విమానం బహూకరించాలని నిర్ణయించిందనికూడా ఆయన తెలియచేశారు. ద్వితీయ సంగ్రామంలో పెద్ద యుద్ధ విమానంగా దీనికి ప్రసిద్ధి లభించింది.

చైనాలో ఇండోనీసియా ఉద్యోగుల దుస్థితి

జకార్తా, సెప్టెంబర్ 17 (రాయిటర్)

పెకింగ్‌లోని ఇండోనీసియా దౌత్య అధికారులు కూలిపోయిన రాయబార కార్యాలయం తాలూకు సామాన్లగదులలో కాలంగడుపుతున్నట్టు విదేశాంగ మంత్రిఆదమ్‌మాలిక్ నిన్న వెల్లడించారు.

రాయబార కార్యాలయం భవనం వైనీస్ ప్రదర్శనల మరాగశాలవల్ల ధ్వంసమైపోయినదని. ఇండోనీసియా ఉద్యోగులు కట్టుగుడ్డలతో మాత్రమే ఉంటున్నారనీ, భారత, యుగోస్లావ్ దౌత్య అధికారులు పంపిస్తున్న తిండితో జీవిత గడుపుతున్నారని మాలిక్ తెలియ జేసారు.

చైనీస్ ప్రభుత్వ ప్రవర్తన దౌత్య సిద్ధాంతాలకు పూర్తి విరుద్ధమని ఆయన అన్నారు.

'శివసేనను రద్దు చేయడం సముచితం'

పూనా సభలో బార్‌ధాక్రేతు ప్రముఖుల హితవు

పూనా, సెప్టెంబర్ 17 (యు.ఎన్.ఐ)

నిన్న ఇక్కడ జరిగిన సభలో వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు శివసేన నాయకుడైన శ్రీ బాల్ ఠాక్రేను విమర్శించారు. ఈ విషయంలో ఆయనకు తమ సహాయి, సహకారాలు లభించలేవనీ. శివసేనను రద్దుచేసి, సుహృద్భావం, సహజీవనం ప్రాతిపదికగా కలిగిన విధానానికి తిరిగి రావలసినదిగా వారు స్పష్టంగా చెప్పారు.

పరిస్థితుల్లో ఆఫ్ పీపుల్స్ సొసైటీ ఆధ్వర్యాన గతరాత్రి జరిగినసభలో ప్రసంగించినవారిలో పూనా విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలరు, ప్రముఖ చారిత్రకవేత్త అయిన శ్రీ డి. వి. పట్వర్ధన్, "సకాల్" పత్రిక మాజీ మేనేజింగ్ ఎడిటరు శ్రీ జె. పి. దేశ్‌ముఖ్, "కేసరి" పత్రిక సంపాదకుడు శ్రీ ఎస్. తిలక్ ప్రజాసోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ నానాసాహెబ్ ధర్మాధికారి, దక్షిణ భారతీయుడైన శ్రీ డి. యస్. వజ్రం ఉన్నారు. సభకు శ్రీ రావుసాహెబ్ పట్వర్ధన్ అధ్యక్షత వహించారు. ఆహ్వానితులకు సూత్రమే ప్రవేశానుమతి అని ప్రకటించినప్పటికీ సభామందిరంఐదువేలమందితో క్రిక్కిరిసిపోయింది. వారిలో ఎక్కువమందివిద్యార్థులు ఉన్నారు.

శ్రీ ఠాక్రే తన ప్రసంగంలో మొదట శివసేన ఆశయాలను లక్ష్యాలను వివరిస్తూ అది ఒకరాజకీయ సంస్థ కాదని చెప్పారు. శివసేన జాతీయ సమైక్యతకు భంగం కలిగిస్తున్నదన్న విమర్శను ఖండిస్తూ స్థానికప్రజలకు న్యాయం చేకూర్చేవరకు ఉద్యమం కొనసాగించడానికే తన ఛత్రధనిళ్ళయాన్ని పునరుద్ఘాటించారు.

మహారాష్ట్రులు తమ ఇరుగుపొరుగు వారిపట్ల ప్రేమానురాగాలు, సుహృద్భావం ఎడబాడలేదని శ్రీ ఠాక్రే గ్రహించడం శ్రేయస్కరం కాగలదని శ్రీ పట్వర్ధన్ తమ ప్రసంగంలో చెప్పారు. మహారాష్ట్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించుకొనడానికి నచ్చ చెప్పడమో లేదా రాజ్యాంగబద్ధమైన పద్ధతులను అనుసరించడమో మార్గంగాఉండాలని అన్నారు.

లోగడ గవర్నర్ జనరల్ పదవినిర్వహించిన శ్రీ సి. రాజగోపాలచారి మహారాష్ట్రంలో డి.ఎం.కె.ను ఆశీర్వదించడంలో తప్పులేదని ఆయన భావించినప్పటికి శివసేనకు తనఆశీస్సులు మాత్రం లభించగలవని శ్రీ పాటర్ స్పష్టంగా చెప్పారు.

ఇండియాను చైనా జయించే ప్రమాదంలేదని దేశాయ్ ప్రకటన

మాంటీల్, సెప్టెంబర్ 17 రాయిటర్

చైనా భారతదేశానికి ప్రమాదంగా పరిణమించినదని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ అన్నారు. చైనా భారత దేశాన్ని జయించే ప్రమాదం లేదనీ అయితే అధికరక్షణవ్యయం కొనసాగించవలసిన పరిస్థితులను కల్పిస్తున్నదని తరచు ఇండియాను వేధిస్తున్నదని శ్రీ దేశాయ్ అన్నారు.

"ఎక్స్‌పో 67" ప్రపంచ ప్రదర్శనాన్ని తిలకించడానికై శ్రీ దేశాయ్ ఇక్కడకు వచ్చారు నాథులా సంఘటనలపై వ్యాఖ్యానిస్తూ శ్రీ దేశాయ్ యీ విధంగా అన్నారు.

కెనడా ప్రధాని పియర్ టన్. ఆర్థిక మంత్రి మింట్ హెల్ పార్టీలో నేడు ఆయన చర్చలు జరిపారు.

కేరళ గవర్నర్‌పై గోపాలన్ విమర్శ

కాలికట్, సెప్టెంబర్ 17 (పి.టి.ఐ)

కేరళ గవర్నరు శ్రీ విశ్వనాథన్ అధిక సంఖ్యాక ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారనీ, అందువల్ల కేరళనుండి ఆయనను తొలగించాలని నిలతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ అన్నారు.

కేరళ బంద్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలుఅత్యంతకఠినమైనవని ఆయన అన్నారు.

కేరళనుండి తొలగించ వలసినదిగా కోరే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదని నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన చెప్పారు.

ఆ విధంగా కేరళ ప్రభుత్వానికి సలహా ఇస్తారా అని పిల్చించగా, దానిని నిర్ణయించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఆయన సమాధానమిచ్చారు.

హుగ్లీ కళాశాల నిరవధికంగా మూసివేత

కలకత్తా, సెప్టెంబర్ 17 (యు.ఎన్.ఐ)

హుగ్లీలోని ఇతామనా కళాశాల విద్యార్థులు సుమారు 2 వేల మంది నిన్న కళాశాల పాలకవర్గం కార్యదర్శి ఇంటికి ఊరేగింపుగా వెళ్ళి ఆయనకారును తగులబెట్టడానికి యత్నించారు.

ఫలితంగా కళాశాల విద్యార్థులకు గ్రామస్థులకు మధ్య తీవ్రంగా కొట్లాటలు జరిగాయి.

కళాశాల కార్యదర్శిని పోలీసులు అరెస్టుచేసి జైలుపై విడుదల చేసారు.

ఇతామనా కళాశాలను నిరవధికంగా మూసివేయాలని తేలా మేజిస్ట్రేట్ ఉత్తర్వు చేసారు.

కళాశాల విద్యార్థి సంఘాన్ని గుర్తించాలని కోరుతూ 13వ నేడు నుండి విద్యార్థులు సమ్మె చేస్తున్నారు. విద్యార్థులకు కార్యదర్శి చెందిన గ్రామస్థులకు మధ్య గత నాలుగు రోజులుగా ఘర్షణలు జరుగుతున్నాయి.

దక్షిణాదిన పార్లమెంటు సమావేశం జరపడంపై త్వరలోనే నిర్ణయం

బెంగుళూరు, సెప్టెంబర్ 17 (పి.టి.ఐ)

పార్లమెంటు శీతాకాల సమావేశాన్ని హైదరాబాదు లేక బెంగుళూరులో జరపడానికై వచ్చే పార్లమెంటు సమావేశంలోగా, కేంద్ర ఆర్థికమంత్రిత్వ శాఖ నిర్ణయం గైకొనగలదని, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియ జేశారు

సోవియట్ ప్రధానితో స్వరణ్‌సింగ్ చర్చలు

మాస్కో, సెప్టెంబర్ 17 (ఎ.ఎఫ్.పి.)

భారత రక్షణమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నిన్నఇక్కడ సోవియట్ ప్రధానితో కొసిగిన్‌తో చర్చలు జరిపినట్లు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

చర్చలు "స్నేహపూర్వకంగా" జరిగినట్లు వార్తాసంస్థ పేర్కొన్నది.

'జనసంఘం ఒక్కటే జాతీయ పక్షం'

మిగిలిన వారు మత తత్వవాదులని మధోక్ వాదన

బరోడా, సెప్టెంబర్ 17 (యు.పి.ఐ.)

జనసంఘం ఒక్కటే నిజమైనజాతీయ పక్షమనీ, జాతీయవాదాన్ని గొప్పలు చెప్పుకునే మిగిలినవారంతా పచ్చి మత తత్వవాదులనీ జనసంఘం అధ్యక్షుడు శ్రీ బాల్‌రాజ్ మధోక్ నేడిక్కడ అన్నారు బరోడా జూనియర్ చేంబర్ అధ్వర్యాన ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ నర్మదా నదీజలాల వివాదాన్ని "జాతీయ ప్రయోజనాల దృష్ట్యా పరిష్కరించాలని అయన అన్నారు.

విద్యాబోధన ప్రాంతీయ భాషలలో జరపాలని. ఆ విధంగా హిందీకి మార్పు సాధ్యపడుతుందనీ, స్వప్రయోజన పర వర్గాలవారు మాత్రమే ఇంగ్లీషు కొనసాగాలని కోరుతున్నారని ఆయన అన్నారు.

నెహ్రూ "మార్క్సిస్టు"అనీ పటేల్ "హేతువాది" అనీ కాంగ్రెస్‌లో విభేదాలు వారి మధ్యగల సైద్ధాంతి విభేదాలతోనే ప్రారంభమైనాయనీ నేడు ప్రధాని ఇందిరాగాంధీ, ఉపప్రధాని మొరార్జీదేశాయ్ మధ్య అధికారానికై పెనుగులాట సాగుతున్నదనీ అయన అన్నారు.

ఆజంజాహి మిల్లు వివాదంలో కార్మిక మంత్రిమధ్యవర్తిత్వం

వరంగల్, సెప్టెంబర్ 17 (పి.టి.ఐ)

ఆజంజాహిమిల్లు మేనేజ్‌మెంటుకు సిబ్బందికి మధ్య ఏర్పడిన వివాదంలో మధ్యవర్తిత్వం వహించడానికి రాష్ట్ర కార్మికశాఖా మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ అంగీకరించారని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

సిబ్బందికి లోగడ కనుగుణ్యత మొత్తం ఎక్కువ చెల్లించామని చెబుతూ, ఈ నేల వేతనాలలో కొంత మొత్తాన్ని కోత పెట్టడానికి మేనేజ్‌మెంట్ యత్నించడంలో తలెత్తినది. ఈ చర్యపట్ల నిరసనగా వేతనాలు స్వీకరించడానికి మిల్లు సిబ్బందికి నిరాకరించారు.

శ్రీ కొండాలక్ష్మణ్ మధ్యవర్తిత్వం తీర్పు ఇచ్చేలోగా వేతనాలలో కోత పెట్టడాన్ని మేనేజ్‌మెంట్ వాయిదా వేసినట్లు అధికార ప్రతినిధి తెలియ జేశారు.

ఈ వివాదం విషయంలో తోడ్పడ్డం కల్పించుకొని మధ్యవర్తిత్వం వెంపడానికి కార్మిక మంత్రి అంగీకరించడం పట్ల ఆజంజాహి మిల్లు కార్మిక సంఘం హర్షం ప్రకటించినది.

ఈ సమస్యతో బాటు ఇతర సమస్యలనుకూడా ఇదే సుహృద్భావ పూర్వక వాతావరణంలో పరిష్కరించాలని కార్మిక సంఘం నిర్ణయించినది.

అలహాబాదులో మేకూలి నలుగురు వ్యక్తుల మృతి

అలహాబాదు, సెప్టెంబరు 17 (పి.టి.ఐ)

ఇక్కడ ఒక రెండంతుల మేడ ముందు భాగంకూలిపోగా నలుగురు లోదనలిగి మరణించారు. 20 మంది గాయపడ్డారు. పదిమందికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

మరణించినవారిలో ఎక్కువమంది దాతిరడుస్తూ మేడ బాల్కనీకింద నిలబడ్డవారు.

ఈ దుస్సంఘటన జరుగుతుండగా చూసిన డాక్టరు వెంటనే సంఘటన స్థలానికి వెళ్ళి గాయపడినవారికి వైద్యం చికిత్స చేశారు.

ఆస్పత్రి అధికారుల కథనం ప్రకారం గాయపడినవారిసంఖ్య 10సంఘటనస్థలం వద్దకు ఎవరూ వెళ్ళకుండా పోలీసులు కట్టుదిట్టాలు చేసారు ఆస్మాపకదళ వారు నేడు శిథిలాలను ఎత్తివేయడంలో నిమగ్నులై ఉన్నారు.

జనరల్ అసెంబ్లీకి ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 17 (పి.టి.ఐ)

అంతర్జాతీయ సమితి జనరల్ అసెంబ్లీలో పాల్గొనబోవు భారత ప్రతినిధి వర్గానికి రక్షణమంత్రి స్వరణ్ సింగ్ నాయకత్వం వహిస్తారు. శ్రీ టి. పార్థసారథి ఉపనాయకుడుగా వ్యవహరిస్తారు

నేడే చూడండి! నేడే చూడండి!!

A.S.R. ఆంజనేయులు సమర్పించు సురేష్ ఆర్ట్స్ ప్రజన్న

నిర్మాత: K.S.ప్రకాశరావు దర్శకత్వం: D.రామానాయుడు

అశోక్-హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2.15, 6.00, 9.30 2.15, 6.15, 9.30

అజంతా వరంగల్ శ్రీనివాస్ మహల్ ఖమ్మంమెట్ ప్రభాత్ నిజామాబాద్

విక్రమ్ ప్రొడక్షన్స్ వారి సమర్పణ వసంతసేన

ఈస్ట్‌మన్ కలరీ

నిర్మాత-దర్శకత్వం: వి.యస్.రంగాంతం రాజేశ్వరరావు

రీగల్-ఖైరతాబాద్ (హైదరాబాద్)

రోజూ 3 ఆటలు: 2.30, 6.00 9.30

19వ సంయుక్త వారం

మరపురానికథ

ప్రభాత్ హైదరాబాద్ అమర్ చిల్కలగూడ

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

నేడే చూడండి! నేడే చూడండి!!

DEN FILMS డిబియర్ ఫిల్మ్స్ ప్రైవేటుమాష్టారు

వసంత్-హైదరాబాద్ అలంకార్-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

ప్రభాత్-ఖమ్మంమెట్ శ్రీమరకతామందిర్-వరంగల్

4 వ సంయుక్త వారం

విజయపర్వత్ మూవీస్

"ఉపాయంలో అపాయం"

దర్శకత్వం టి. కృష్ణ బి. ఎ. సంగీత కె. వి. మహాదేవన్

కృష్ణ గుమడి విజయనిర్మల, గీతాంజలి రాజ్‌బాబు

సహాయ నటులు

జమున, కాంతారావు, రమణారెడ్డి, సూర్యకాంతం, చలం.



దీపక్ హైదరాబాద్ చిత్రాంజలి సికింద్రాబాద్ సరోజ్ వరంగల్

ఫోన్ 75480

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

ఆకాశవాణి

మంగళవారం 19-9-1967

హైదరాబాద్-ఎ

405.4 మీ 740 కిలో సై
89.42 మీ 3355 కిలో సై
ఉ 6.00 నుండి 7-45 వరకు
49.02 మీ 6120 కిలో సై
ఉ 8-00 నుండి 9-00 వరకు
42.02 మీ 7140 కిలో సై
మ 11-45 నుండి 12-05 వరకు
మ 12-30 నుండి 2 30 వరకు
62.60 మీ 4800 కిలో సై
సా 6-30 నుండి రా 10-40 వరకు

ఉ 6-00 వందేమాతరం, మంగళధ్వని. కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తి సుధావళి 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడవలె 7-45 సుగమసంగీతం 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడ వలె 9-30 వాతావరణ సూచన ప్రసారం సమాప్తి.

11-45 ఉన్నతపాఠశాలలకు 12-05 ప్రసారం సమాప్తి.

మ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్ర సీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-01 ప్రసారం సమాప్తి.

సా 6-30 సాయం ప్రకటనలు 6-35 విజయవాడ వలె 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 పాతియ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు ఉర్దూ హైదరాబాద్ కథనాలు సూక్తిమాల 6-25 సంగీతం 6-40 నిరాకరణ కథ 6-50 ప్రసారాలు రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 [illegible] 7-45 [illegible] 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వాతావరణ సూచన 8-31 చిత్ర తరంగిణి. చిత్ర సంగీతం 9-30 సమాప్తి.

సా 6-30 సాయం ప్రకటనలు 6-35 వృద్ధగానం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్యబృందం 6-25 ప్రకటించండి 6-30 సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 వెలుగుబాట 7-30 రేడియో [illegible] 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వాతావరణ సూచన 8-31 చిత్రతరంగిణి. చిత్ర సంగీతం 9-00 ఉభయకుశలోపరి [illegible] 9-40 ప్రాదేశిక సుగమ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు [illegible] రిలే 9-30 మనవసంగీతం 10-30 ఆంగ్లములో వార్తలు 10 35 జనగణమన, ప్రసారం సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ 6-00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిసుధావళి (హైదరాబాద్ నుండి రిలే) 6-50 బజారు ధరలు 6-55 విశ్రాంతి సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 వి.ఆర్. కృష్ణన్ గాత్రం 7-45 సంగీత శకలం (జూనియర్లకు) 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 రామపశువు సుబ్బారావు: వీణ 9-00 ప్రసారం సమాప్తి

మ 1-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12-05 ప్రసారం సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 1-00 వనితావాణి 1-15 ఆంగ్లములో వార్తలు 1-25 హిందీలో వార్తలు 1-30 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-01 చిత్ర తరంగిణి. చిత్ర సంగీతం 2-30 ప్రసారం సమాప్తి.

సా 6-30 సాయం ప్రకటనలు 6-35 వృద్ధగానం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్యబృందం 6-25 ప్రకటించండి 6-30 సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 వెలుగుబాట 7-30 రేడియో [illegible] 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వాతావరణ సూచన 8-31 చిత్రతరంగిణి. చిత్ర సంగీతం 9-00 ఉభయకుశలోపరి [illegible] 9-40 ప్రాదేశిక సుగమ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు [illegible] రిలే 9-30 మనవసంగీతం 10-30 ఆంగ్లములో వార్తలు 10 35 జనగణమన, ప్రసారం సమాప్తి

కడప

332.2 మీ 905 కిలోసై

సా 5-30 నుండి రా 10-40 వరకు

కన్నడ వార్తలు మాత్రమే.

సా 6-30 నుండి రా 11 10 వరకు.

విశాఖపట్నం

332.2 మీ 905 కిలోసై

సా 5-30 నుండి రా 10-40 వరకు

హైదరాబాద్-బి

283 మీ 1060 కిలోసై

2-00 సుమతి ముఖాత్కార్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 కన్నడ పాటలు 2-30 స్త్రీల కార్యక్రమము (హిందీ) 3-00 ప్రసారం సమాప్తి.

సా 6-00 మరాఠీ శ్రోతలకు 6-30 కల్యాణిరాయ్: సితార్ 6-45 ఉర్దూలో వార్తలు 6-50 ఉర్దూ కార్యక్రమము. 10-00 జనగణమన. ప్రసారం సమాప్తి.

తిరుపతి

[illegible] Printed by K. [illegible] for the Proprietors of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor [illegible] Chief Editor [illegible] B.A. B.L. Editor: Gora Sastry